
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ

UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 180 | ది. 20-9-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 180 | Date : 20-9-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


### సాగునీటి ప్రాజెక్టులకు 5 ఏళ్లల్లో రూ. 60 వేల కోట్లు

# సమర్థ నీటి నిర్వహణతోనే అభివృద్ధి సాధ్యం

- ప్రాధాన్యత క్రమంలో రాయలసీమ - ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి
- సాగు నీటి వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన గత పాలకులు
- నదుల అనుసంధానంతోనే అందరికీ లబ్ధి
- పీపీపీ విధానమంటే ప్రైవేటీకరణ కాదు
- అసెంబ్లీలో సాగునీటి రంగంపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- గత పాలకుల నీటి డ్రామాలను సభలో ప్రదర్శించిన సీఎం



**అమరావతి,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** సమర్థ నీటి నిర్వహణతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో నీటి సమర్థ నిర్వహణ అంశంపై శుక్రవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏం చేసిందనేది వివరించారు. అలాగే భవిష్యత్తులో ఏమేం చేయబోతున్నామనేది ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఇరిగేషన్ రంగానికి సంబంధించిన అంశంపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీంతో పాటు.. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగంలో ఆడిన డ్రామాలపై రూపొందించిన వీడియోను ముఖ్యమంత్రి సభలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..' 'ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. మొత్తం ఐదేళ్లలో రూ. 60 వేల కోట్లను జలవనరుల శాఖకు ఖర్చు చేస్తాం. 94 శాతం రిజర్వాయర్లలో నీళ్లు నింపిన జలవనరుల శాఖకు అభినందనలు. 1040 టీఎంసీల నీళ్లు ప్రస్తుతం నిల్వ ఉన్నాయి. వాటర్ యూజర్స్ కమిటీలకు కూడా కూటమి అధికారంలోకి వచ్చాక ఎన్నికలు నిర్వహించి ప్రతినిధుల్ని నియమించాం. రాష్ట్రంలో భూగర్భ జలాలను కూడా పెంచడానికి చర్యలు చేపట్టాం. ఈసారి 2.1 శాతం వర్షపాతం తక్కువగా పడింది. అయినా నీటి నిర్వహణ వల్ల గతంతో పోలిస్తే 1.5 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం 8.43 మీటర్ల మేర భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భంలో 697 టీఎంసీల నీరు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులను నింపాలి. భూగర్భ జలాలను రీఛార్జి చేసుకోవాలి. నీటిని సమర్ధవంతంగా వినియోగించుకుంటే కరవు అనే మాట రాష్ట్రంలో ఉండదు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత కూటమి తీసుకుంటుంది." అని సీఎం చెప్పారు.

**గత పాలకులు పట్టిసీమ వద్దన్నారు... పోలవరాన్ని నాశనం చేశారు..** "రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. జూన్ 2 తేదీ కంటే ముందే 7 ముంపు మండలాలను కలపాలని ప్రధానిని కోరాను. పార్లమెంటు సమావేశాని కంటే ముందు ముంపు మండలాలు కలుపుతూ ఆర్డినెన్సును తెచ్చాం. ఆ నిర్ణయంతోనే పోలవరం ప్రాజెక్టు ముందుకు వెళ్లింది. భూసేకరణ, కాంట్రాక్టుల వివాదాలు, కుడి కాలువ లాంటి సమస్యలను దాటుకుని 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశాం. స్పెల్ వే, స్పిల్ ఛానల్, గేట్లు, కాఫర్ డ్యామ్ పనులు, కుడి కాలువ పనులు వంద శాతం పూర్తి చేశాం. గతంలో రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మించాం. గత పాలకుల అసమర్థత వల్ల డయాఫ్రం వాల్ కొట్టుకు పోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక... మళ్లీ రూ. 1000 కోట్లతో కొత్తగా మళ్లీ నిర్మిస్తున్నాం. 2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనుల్ని రూ. 960 కోట్లతో చేపడుతున్నాం. దీనిని పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీళ్లిస్తాం. రూ.894 కోట్ల నిధులు నిర్వాసితులకు నిధులు ఇచ్చాం. 2019–24 మధ్య పోలవరం ప్రాజెక్టులో చేసిన పనులు 3.84 శాతం మాత్రమే. 2021కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టును 7 ఏళ్లు వెనక్కు నెట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లింది మనమే. ఐదేళ్ల పాటు పోలవరం పనులను పక్కన పెట్టేశారు. ఇప్పుడు ఆ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే అవకాశం ఎన్డీఏ ప్రభుత్వానికే దక్కింది. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లిస్తాం. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 439 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు తరలించాం. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం. గత ప్రభుత్వం పట్టిసీమ ఎత్తిపోతలను వినియోగించలేదు. ప్రజాధనంతో కట్టిన పట్టిసీమను వాడకుండా వదిలేశారు. టీడీపీ ప్రభుత్వంలో పట్టిసీమ కట్టారని... దాని తాము వాడడం ఏంటనే అహంభావంతో ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. రెండేళ్ల పాటు అసలు నీటిని తరలించలేదు. మూడో ఏడాది కరువు వస్తే.. ఇంకా నీటిని విడుదల చేయకుంటే తంతారని పట్టిసీమ ప్రాజెక్టును వినియోగించారు. బేషజంతో ప్రభుత్వ ఆస్తులను వినియోగించకుండా ప్రజలను, రైతులను నష్టపరిచే ప్రయత్నం చేశారు. టీడీపీకి పేరు వస్తుందనే పట్టిసీమను ఐదేళ్లలో వినియోగించలేదు. ప్రజావేదికను కూల్చి విధ్వంసంతో మొదలుపెట్టి విధ్వంసంతోనే ఓడిపోయారు." అని చంద్రబాబు వివరించారు.

**హంద్రీ-నీవాతో సీమలో హర్షం..** "1987లో ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల నీటిని తరలించి చిట్టచివరి ప్రాంతానికి తీసుకెళ్లాం. వంద రోజుల్లోనే రూ. 3800 కోట్లను మంజూరు చేసి 3850 క్యూసెక్కుల నీటిని పారిస్తున్నాం. పులివెందుల చెరువుకు కూడా నీటిని కూటమి ప్రభుత్వమే ఇస్తోంది. హంద్రీ–నీవాపై ఇప్పటి వరకూ రూ.13 వేల కోట్ల రూపాయల మేర ఖర్చు పెట్టాం. 40 టీఎంసీల మేర నీటిని తరలించుకోవచ్చు. 497 చెరువులను నింపే ప్రయత్నం చేస్తున్నాం. రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలోనూ నీటిని నింపేలా ప్రణాళికలు చేసుకున్నాం. ఆగస్టు 30 తేదీన కుప్పానికి నీళ్లిచ్చి జలహారతి ఇవ్వటంతో నా జన్మ సార్థకం అయ్యింది. రాయలసీమ ప్రాంతంలో ఒకప్పుడు వేరు శనగ విత్తనాలు వేస్తే ఖర్చు కూడా రాని పరిస్థితి ఉండేది. నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం. అలాంటి ప్రాంతానికి నీటిని తరలించేలా చేశాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**గత పాలకులు నీటి వ్యవస్థలను దెబ్బ తీశారు..** "ఎత్తిపోతల ప్రాజెక్టులను ధ్వంసం చేసింది గత ప్రభుత్వం. 613 స్కీములు డీఫంక్ట్ అయ్యాయి. 6.5 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే పరిస్థితి ఉన్నా ఇవ్వలేకపోయింది. ఎత్తిపోతల ప్రాజెక్టుల కింద 8.30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

**ఉత్తరాంధ్ర-రాయలసీమ అభివృద్ధే లక్ష్యం...** "ఉత్తరాంధ్రలో రూ.185 కోట్ల ఖర్చు చేస్తే వంశధార ఫేజ్ 2 స్టేజ్ 2 పనులు పూర్తి అవుతాయి. తోటపల్లి తారకరామ తీర్ధసాగర్, మహేంద్ర తనయ, హిర మండలం, వంశ ధార–నాగావళి మద్దువలస, నాగావళి–చంపావతి, జంఝా వతి, గండిగెడ్డ ప్రాజెక్టులు రూ.2097 కోట్లు వ్యయం అవుతుంది. కొత్త ఆయకట్టు 1.25 లక్షల ఎకరాలకు నీరివ్వటంతో పాటు ఇప్పటికే ఉన్న 2 లక్షల ఎకరాలు స్థిరీక రణ జరుగుతుంది. రెండేళ్లలో వీటిని పూర్తి చేసి ఉత్తరా ంధ్రకు న్యాయం చేస్తాం. రాయలసీమలో అప్పర్ పెన్నా, పేరూరు రిజర్వాయర్, భైరవానితిప్ప హంద్రీనీవా నుంచి మడకశిర బ్రాంచ్ కెనాల్, అడవిపల్లి రిజర్వాయర్, నీవా బ్రాంచ్ కెనాల్, కల్యాణి డ్యామ్ తో పాటు గాలేరు నగరి ద్వారా కడప... రాజంపేట వరకూ నీళ్ళు తీసుకెళ్తాం. మొత్తం రూ. 7803 కోట్లను ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. రాయలసీమకు నీళ్లిచ్చి రతనాల సీమగా మారుస్తాం." అని సీఎం వెల్లడించారు.

## ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికంను నిర్మూలిస్తాం

- మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుంది
- సారస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుంది అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ మంత్రి సీతక్క హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, హైటెక్ సిటీ ప్రాంగణంలో విజయవంతమైన ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.



### తెలంగాణ ప్రభుత్వ ఔట్సోర్సింగ్

## ఉద్యోగులకు భారీ షాక్

### పండుగ ముందు జీతాలు భారీకోత

**హైదరాబాద్,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** పండుగల వేళ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల పెంపు,బోనస్ వంటి శుభవార్తలు ఉంటాయి. కానీ తెలంగాణలో మాత్రం విచిత్రం జరుగుతోంది. జీతాలు పెంచడం కాకపోగా వేతనాల్లో కోత విధించడం గమనార్హం . జేబు నింపే పని చేయాల్సి ఉండగా జేబుకు కత్తెర వేస్తోంది. ఇప్పటికే హైడ్రా సిబ్బంది జీతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కోత వేసింది. తాజాగా గురు కులాల ఉపాధ్యాయులు, సిబ్బంది జీతాలను భారీ కట్ చేసింది. ఈ వ్యవహారం తెలంగాణలో సంచలనం రేపుతోంది.గురుకులాల్లోని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులు వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ పోరాటం కొనసాగుతోంది. అయితే వారి ఆందోళనను తగ్గించడమే కాకుండా వారిపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆందోళన చేపడుతున్నారనే సాకుతో ఏకంగా వారి వేతనాలను ప్రభుత్వం తగ్గించింది. జూనియర్ అధ్యాపకుడికి (జేఎల్)కు రూ.35 వేల జీతం ఉండగా.. ప్రభుత్వం రూ.23,400కు తగ్గించింది. అంటే రూ.11,600 వేతనాన్ని ప్రభుత్వం కోత వేసింది. పీజీటీలకు రూ.31,395 నుంచి రూ.18,200కు, రూ.28,660 నుంచి రూ.18,200కు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వేతనాలను సవరిస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఔట్సోర్సింగ్ విభాగంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డాటా ఎంట్రీఆపరేటర్లు, కుక్లు, కంప్యూటర్ టీచర్లు, పీడీలు, పీఈటీలు తదితర సిబ్బంది జీతాలను కూడా భారీగా తగ్గించింది. తెలంగాణ మైనార్టీ గురుకుల సొసైటీలో 204 గురుకులాలు ఉన్నాయి. వాటిలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిలో దాదాపు 3,756 మందిని నియమించుకునేందుకు ప్రభుత్వం అనుమతులు జారీచేసింది. వీటిలో టీచింగ్ విభాగంలో ప్రిన్సిపాల్, జూనియర్ లెక్చరర్ (జేఎల్), టీజీటీ, పీజీటీపోస్టులు ఉన్నాయి. గతంలో జేఎల్ కు రూ.35 వేలు, పీజీటీ, టీజీటీలకు రూ.27 వేల వేతనం చెల్లిం చేవారు. కేసీఆర్ ప్రభుత్వం ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి 30 శాతం పీఆర్సీని వర్తింపజేసింది. కానీ ఆ జీతాలను రేవంత్ రెడ్డి తగ్గించడం వివాదంగా మారింది.

## టీడీపీలో చేరిన ఎమ్మెల్సీలు రాజశేఖర్, కల్యాణ చక్రవర్తి, పద్మశ్రీ

- కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సీఎం సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నేతలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు సునీల్, విజయశ్రీ, పులివర్తి నాని, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనురాధ, చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీటీ నాయుడు, రామ్‌గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు, ఫారెస్ట్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరి కంటే ఎమ్మెల్యేల చోరి పెద్ద నేరం

### –బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఓట్ చోరీపై గొంతు చించుకుంటున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణలో తమ పార్టీ చేసిన ఎమ్మెల్యేల చోరీపై ఏం సమాధానం చెబుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు ప్రశ్నించారు. ఓట్ల చోరీ ఒక నేరమైతే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను దొంగిలించడం అంతకంటే పెద్ద నేరమని, అది ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి సిగ్గు,శరం ఉంటే బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పుడే ఆయనకు ఓట్ల చోరీ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉంటుందని స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యం గురించి పాఠాలు చెప్పి, గల్లీలో అదే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వెన్నతో పెట్టిన విద్య అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతూ ఈవీఎంల ట్యాంపరింగ్, ఓట్ల దొంగతనం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న రాహుల్ గాంధీకి, తెలంగాణలో ఆయన పార్టీ చేస్తున్న ఎమ్మెల్యేల దొంగతనం కనిపించకపోవడం కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏలో ఉన్న ద్వంద్వ ప్రమాణాలకు , రాహుల్ గాంధీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం అని విమర్శించారు. బీఆర్ఎస్ సిద్ధాంతాలు కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి తెలంగాణ ప్రజలు గెలిపించిన పది మంది ఎమ్మెల్యేలను అధికార మదం, డబ్బును ఎరగా చూపించి కాంగ్రెస్ లో చేర్చుకోవడం అనైతికం, సిగ్గుమాలిన చర్య కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.


## CHANGE OF NAME

I, **THALLA H V S KUMAR (Old Name), S/o. Thalla V Satyanarayana**, R/o. Door No. 1-120, Main Road, Kanuru, Vijayawada Rural, NTR District-520007, A.P. India. I have changed my name as **TALLA HIMAGIRI VENKATA SIVA KUMAR (New Name), S/o. Talla Venkata Satyanarayana.** Hereafter my name is known as **TALLA HIMAGIRI VENKATA SIVA KUMAR (New Name), S/o. Talla Venkata Satyanarayana.**


# జెన్కో టెండర్ మాయ

- బూడిద టెండర్ కేవలం 12 కోట్లకు కాంట్రాక్టర్ కు కట్టబెట్టిన జెన్కో
- నిర్వహణ పేరుతో 75 కోట్ల కాంట్రాక్ట్ అదే కంపెనీకి ధారాధతం
- జెన్కోకు ఇచ్చిన టెండర్ క్యూబిక్ మీటర్ ?3, మరీ అమ్మకం విలువ ఎంత..? టెండర్ లో లేని స్పష్టత
- జెన్కోకు వచ్చేది గోరంతా పోయేది కొండంత
- 150 కోట్లు అంటూ సాగుతున్న దుష్ప్రచారం





**ఇబ్రహీంపట్నం,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద రవాణా టెండర్ అంతా జెన్కో మాయ అని తేటతెల్లమైపోయింది. 3 సంవత్సరాలకు బూడిద రవాణా టెండరు కేవలం 12 కోట్లకు తమకు అనుకూల కాంట్రాక్టర్ కు జెన్కో కట్టబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బూడిద ప్రైవేటీకరణ టెండర్ పేరుతో కోట్లు రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు ఇప్పుడు సంచలనంగా మారాయి. డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ప్లాంట్ నిర్వహణ పేరుతో 75 కోట్ల కాంట్రాక్ట్ అదే కంపెనీకి ధారాధతం చేశారు అధికారులు.జెన్కోకు ఇచ్చిన టెండర్ క్యూబిక్ మీటర్ ?3, మరీ అమ్మకం విలువ ఎంత..? టెండర్ లో లేని స్పష్టత లేకపోవటం ఆశ్చర్యకరం. ఈ పూర్తి వ్యవహారంలో జెన్కో కు వచ్చే ఆదాయం గోరంత అయితే పోయే ఆదాయం కొండంత అని తేలింది. బూడిద రవాణాను నమ్ముకున్న స్థానిక లారీ ఓనర్లు మరియు డ్రైవర్లు టెండర్ తో తీవ్ర నష్టం జరగనుంది.క్యూబిక్ మీటర్ ?3 రూపాయలకు కొని ?150 పాలకు స్థానికులకు లోడింగ్ పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తమకు ఉచితంగా లోడింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.కేవలం 12 కోట్ల టెండర్ తో స్థానిక సమస్యలు తీరేది ఏలా... అనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. 150 కోట్లు అంటూ దుష్ప్రచారాలు సాగాయి.

## మునగాలపల్లి లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్



**నందిగామ/ చందర్లపాడు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** చందర్లపాడు మండల పరిధిలోని మునగాలపల్లి గ్రామంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన మహిళలు బి బలమైన కుటుంబాల కోసం చింతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ మనోజ్ 150 మందికి హెచ్ బి, షుగర్ మరియు బిపి టెస్టులు చేశారు.మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పురుషులకు ఓరల్ క్యాన్సర్ లకు సంబంధించిన టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు,గ్రామ నాయకులు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, ఎం.ఎల్ హెచ్పి లు, 104 సర్వీస్ సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## జీవనోపాధికి తోడ్పడిన సానా సతీష్ బాబు ఫౌండేషన్



**కాకినాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** కష్టంగా ఉంది ఆదుకోండి అని అడగాలే గాని లేదని కాదని అనకుండా తన ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అవసరం ఉన్నవాళ్లకి ఆదుకోవడంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ముందుంటుందని మరొకసారి రుజువు చేసింది. తన జీవనోపాధి కోసం తొట్టి రిక్షా అవసరమని బొచ్చు నూకరాజు విజ్ఞప్తి చేయగా, సానా సతీష్ బాబు ఫౌండేషన్ తక్షణమే స్పందించింది. ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే నూకరాజు జీవనోపాధి ఆగిపోకుండా తొట్టి రిక్షా ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం కాకినాడలోని హరీష్ స్పోర్ట్స్ వద్ద చైర్మన్ తలాటం హరీష్ నాయకుల సమక్షంలో రిక్షాను నూకరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా 33వ డివిజన్ జనసేన నాయకుడు అట్ల సత్యనారాయణ మాట్లాడుతూ – "నూకరాజు తొట్టి రిక్షా తొక్కుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే పాత రిక్షా పాడైపోవడంతో జీవనోపాధి దెబ్బతింది. కొత్త తొట్టిరిక్షా కోసం ఆయన విజ్ఞప్తి చేయగా, ఫౌండేషన్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి సహాయం అందించిందని" తెలిపారు. ఇందుకు సహకరించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్లీ, ఎం.కోటేశ్వరరావు, ఎస్. నాగేశ్వరావు, జిమ్ శ్రీను, సతీష్, స్పోర్ట్స్ శ్రీను, మురళి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు రమణారావు ఆర్థిక సాయం



**అమలాపురం,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి ఊర పేటకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని గంటి జానకి గోడి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపిసి గ్రూపు చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది.జానకి బి ఎస్ సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు ఆసక్తి కనపరిచింది. ఫిషరీస్ కోర్సు ప్రైవేటు కాలేజీలో చదవాలంటే రూ.1 లక్ష 60 వేలు ఫీజు చెల్లించాలి.తండ్రి అనారోగ్యంతో మృతిచెంది ఆర్థిక స్తోమత లేని జానకి కి తనకు ఇష్టమైన బి ఎస్ సి ఫిషరీస్ కోర్సును చదివించేందుకు రమణారావు ముందుకు వచ్చారు. నాలుగు సంవత్సరాలు బి ఎస్ సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు జానకికి ఇప్పటికే రెండు సంవత్సరాల కోర్సు చదివేందుకు రమణారావు ఆర్థిక సాయం అందించారు.మూడో సంవత్సరం ఫీజుగా రూ.30 వేలు ఆర్థిక సాయం చేశారు. అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో జానకికి రూ.30 వేలు చెక్కును గుడ్ ఫౌండేషన్ సభ్యులు పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీ ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, మణికంఠ,విప్పర్తి రమేష్,దాసు తదితరులు అందజేశారు. చదువుకునేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చి ఆర్థిక సాయం అందజేసిన రమణారావుకు ఈ సందర్భంగా జానకి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్లు సహకరించండి





**తిరువూరు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గం. ఈ రోజు అసెంబ్లీ సమావేశాల సమయములో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ని మర్యాద పూర్వకముగా కలిసిన శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ సందర్భముగా తిరువూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్ల గురించి వివరిస్తూ వీలైనంత గ్రాంటు మంజూరు చేసి రోడ్ల నిర్మాణాలు చేపట్టవలసిందిగా డిప్యూటీ సీఎం కి విజ్ఞప్తి చేసిన శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

## భా.జ.ప సమర్థన్ మంచే జాతీయ కార్యవర్గ సమావేశాలకు హాజరైన వెంకటప్పయ్య





**విజయవాడ (జి.కొండూరు),సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా లక్నో లో ఈ నెల 17 న జరిగిన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు పి సి హెచ్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రసిడెంట్ కె.వెంకటప్పయ్య మరో 13 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. దేశ ప్రజలు క్షేమం కోరుతూ భా.జ.ప జాతీయ కార్యదర్శి పురుషోత్తమ్ నారాయణ్ శ్రీ వాత్సవ్, గోరఖ్ పూర్ మేయర్ మంగ్లెష్ శ్రీ వాత్సవ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యకర్తల వర్క్ షాప్ లో ఆంధ్రప్రదేశ్ సీనియర్స్ సిటిజన్స్ అధ్యక్షులు జె.వేణుగో పాలరావు, ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు దివి శ్రీనివాసరావు, భా.జ.పా సమర్ధన్ మంచే కార్యదర్శి పెండెం శ్రీదేవి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోరఖ్ పూర్ మేయర్ డా. మంగ్లెష్ శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ ప్రస్తుత మరియు భవిష్యత్ ప్రయోజనాలకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం అవసరం ఎంతో వుందన్నారు.

## మా ఎంపీ ని విమర్శించే అర్హత నీకుందా నాని ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు



**విస్సన్నపేట,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** పేద కుటుంబాలు వినియోగించే పిడిఎస్ బియ్యంను అక్రమ రవాణా చేస్తూ కోట్లు సంపాదించుకున్న నీవు మా కొల్లు రవీంద్రను తట్టుకోలేక గుడివాడ మచిలీపట్నం వదిలేసి ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా పై పడి మాట్లాడుతున్నావు అని పేర్ని నానిని ఉద్దేశించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్బారావు రాయల దుయ్యబట్టారు. నీవు ఓడిపోతామని నమ్మకంతోనే నీ కొడుకుని ఎమ్మెల్యేగా నిలబెట్టి పక్కన ఉన్నావని నువ్వు ప్రెస్ మీట్ పెడుతున్నావంటే ఎవరు చెబితే పెడుతున్నావో అది అందరికీ తెలుసు అన్నారు. బియ్యం గోడౌన్ విషయంలో నీ మీద కేసు బుక్ అయితే అది నాది కాదు నా భార్యది అన్నావు ఎంత దౌర్భాగ్యమైన మాట అని ఆయన ఎద్దేవా చేశారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎన్నికలకు ముందే కేశినేని శివనాథ్( చిన్ని) ప్రతి నియోజకవర్గంలో ఆయన చేసిన పనులు అంతా ఇంతా కాదు అని అన్న క్యాంటీన్లు మెడికల్ క్యాంపులు ఎంతోమందిని ఆదుకున్న వ్యక్తి మా కేశినేని చిన్ని అని ఆయన చెప్పారు. టిడిపి శ్రేణుల గురించి మాట్లాడేటప్పుడు నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని ఖబర్దార్ పేర్ని నాని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనక దుర్గా మల్లికార్జున స్వామి వారి ఆలయ డైరెక్టర్ ఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ దళిత సర్పంచి భర్తను కొడితే పరామర్శించని స్వామి దాసు అదే నరసాపురం గ్రామానికి చెందిన నాయకుని సన్మానం కార్యక్రమంలో పాల్గొనడం దురదకరమన్నారు. అసలైన టిడిపి నాయకులను అనగతొక్కడం అనేది టిడిపి ఎమ్మెల్యేగా నల్లగట్ల స్వామి దాసు పనిచేసిన నాటినుండి ఆయన నైజం అదేనన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు తిరువూరు ఏఎంసి డైరెక్టర్ పల్లెపాం రాంబాబు సహకార సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, దళిత నాయకులు సుధాకర్ స్టాలిన్, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు అనుమోలు శివ బాజీ, రాయల రాజా, ముత్తం శెట్టి వంశీ, జనసేన నాయకులు అడపా శ్రీనివాసరావు, తేజ, తొర్లికొండ రాంబాబు, పానగళ్ళ వెంకటేశ్వరరావు, కమతం సురేష్ గిరిజన నాయకులు రాంబాబు,తదితరులు పాల్గొన్నారు

## అక్రమాలు అరికట్టడానికే మనడబ్బు మనలెక్కలు యాప్

### –కొత్త యాప్ పై నందమూరు లో అవగాహనా సదస్సు



**పెడన,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసింది అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ అన్నారు. మన డబ్బు మన లెక్కలు అనే కార్యక్రమం పై శుక్రవారం నాడు పెడన మండలం నందమూరు గ్రామంలో డ్వాక్రా మహిళలకు కొత్తగా రూపొందించిన యాప్ పై అవగాహన సదస్సు జరిగింది. నగేష్ డ్వాక్రా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకునేందుకు వ్యాపారాలు చేయాలన్నారు. ఉత్పత్తులను సెర్ఫ్ ద్వారా మార్కెట్ చేసుకునే అవకాశం ఉందన్నారు. మండల టీడీపీ ప్రధానకార్యదర్శి శీరం ప్రసాద్ మాట్లాడుతూ అక్రమాలు అరికట్టడానికే ఈ కొత్త యాప్ ఉపయోగపడుతుందన్నారు. గతంలో గూడూరు మండలంలో జరిగిన అక్రమాలను అయన గుర్తుచేశారు. ఆర్థిక లావాదీవెలకు సంబందించిన సర్టిఫికెట్ లను నాయకులు మహిళలకు అందించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.నీటి సంఘం అధ్యక్షులు పరసా నాగరాజు సర్పంచ్ పరసా నరసింహారావు ఎంపీటీసీ బొల్లా కుమార్ టీడీపీ నాయకుడు కానూరు క్రాంతి కుమార్ పంచాయతీ కార్యదర్శి కొల్లిపర జానకి సెర్ఫ్ ఎపిఎం శ్రీదేవి సీసీ కుంచె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవత హనుమాన్ జంక్షన్ వారిచే విద్యార్థి కి వెన్నుపూస ఆపరేషన్ నిమిత్తం 62,000 ఆర్థిక సహాయం



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి కి చెందిన ఎం రమేష్ కుమార్ కుమార్తె అంకిత ( 13 )కు వెన్నుముక ఆపరేషన్ నిమిత్తం 62,000 /- వేల రూపాయలు శుక్రవారం హనుమాన్ జంక్షన్ మానవత కార్యాలయంలో అందజేశారు. హనుమాన్ జంక్షన్ మానవత 20,000/- వేల రూపాయలు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు 10,000/- మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప%శీ%చకర్ల రమేష్ చక్రవర్తి 10,000 /- వేల రూపాయలు, కంచి వేంకటేశ్వరరావు 10,000 /- ఆచంట విజయ్ కుమార్ 2,000 /-కేఎన్ఆర్ ఫుట్ వేర్ 1,000/- నర్రా బుజ్జి 1,000 /- పాబోలు గణేష్ బాబు 1,000/- మరియు 500 చొప్పున నారగాని కొండలరావు కూరేళ్ల సుబ్బాచారి, కన్నెగంటి వెంకట సుబ్బారావు, వడ్డీ రాజేశ్వరరావు, చెక్కా సుబ్బారావు, కనిగంటి శ్రీనివాసరావు, ఏలూరు పి ఆర్ ఏ ఈ ఆచారి ,జయరాజు తాండూరి ప్రసాద్ ,మరీదు వెంకటస్వామి , అక్కినేని రాఘవేంద్రరావు , జె వి వి సత్యనారాయణ ,నూకల నాగాంజనేయులు , పర్వతనేని ఆదిత్య. దాతలు అందరికీ మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ తరఫున మారుబోయిన కోటేశ్వరరావు ధన్యవాదములు తెలియజేశారు. పాప త్వరగా కోలుకొని ఆరోగ్యవంతురాలుగా ఉండాలని మానవతా తరఫున దీవించారు.

## నవ సమాజ నిర్మాతలు అధ్యాపకులు



**గుంటూరు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** నవ సమాజ నిర్మాణం లో అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తారని, ఒక తరం నుండి మరొక తరానికి జ్ఞాన వారధులు అధ్యాపకులని కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ కె వి బ్రహ్మం పేర్కొన్నారు. స్థానిక టి జె పి యస్ కళాశాల లో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జె వి సుధీర్ కుమార్ ( తెలుగు విభాగం )మరియు జాతీయ సేవా పథకం గుంటూరు జిల్లా నోడల్ అధికారి,డాక్టర్ ఏ అంజనీ కుమార్ (సంస్కృత విభాగం ), శ్రీమతి బి జ్యోతి ( రసాయన శాస్త్ర విభాగం ) లకు ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ టీచర్స్ అసోసియేషన్ వారు పాన్ ఇండియా ఎడ్యుకేషనల్ టీచర్స్ ఐకాన్ పురస్కారాలు ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి పేర్కొన్నారు.డాక్టర్ జె వి సుధీర్ కుమార్ ఒక వైపు తెలుగు అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తూనే మరొక వైపు జాతీయ సేవా పథకం ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, డాక్టర్ అంజనీ కుమార్ సంస్కృత అధ్యాపకునిగా మరియు గుంటూరు నగరంలో సంస్కృత భాషా వికాసం లో తగిన కృషి చేయడం, బి జ్యోతి రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా అంతే కాకుండా మహిళా విభాగాదిపతి గా మహిళా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుడ వలన వీరికి ఈ పురస్కారాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఒకే కళాశాల లో ముగ్గురికి పురస్కారాలు రావడం చాలా సంతోషకరమైన విషయమని పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి చెప్పారు.ఒక వైపు విద్యాబోధన చేస్తూనే మరొక వైపు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధ్యాపకులకు ఉత్తమ అధ్యాపక పురస్కారాలు రావడం ఎంతో అభినందనీయమని, వారికి కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్ శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య శిబిరంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు రాజా



**విస్సన్నపేట,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కొర్లమండ గ్రామంలో నిర్వహించిన స్వస్థనారి స్వసక్తి పరివార్ వైద్య శిబిరంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కే రాజా మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా కూటమి ప్రభుత్వం 25 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయాలు అందిస్తుందని ఆయన చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షలాది రూపాయలు ప్రతి గ్రామంలో అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ అశ్వినీ దత్, పిఎసిఎస్ అధ్యక్షుడు కట్టా శ్రీను గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పోషకాహార మాసోత్సవాలు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలో ఉన్న పెనుగంచిప్రోలు గ్రామంలో పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా, శుక్రవారం మూడవ రోజు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం ఉద్దేశించి తల్లిదండ్రులతో వంటల పోటీలు అలాగే ప్రతిజ్ఞ, వాళ్ళ పౌష్టిక ఆహారాన్ని ఎలా వాడాలి అన్నది వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు,ఆశలు,ఏఎన్ఎం,లు పాల్గొన్నారు.

## తాపీ ధర్మారావు జయంతి



**కృత్తివెన్ను,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** తెలుగు భాషా పండితుడు ,హేతువాది తాపీ ధర్మారావు జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తాపీ ధర్మారావు తెలుగు భాషా పండితుడు, హేతువాది,నాస్తికుడు అనిఅన్నారు.ఈయన రచనల్లో పెళ్లి దాని పుట్టు పూర్వోత్తరాలు, రాళ్ళు రప్పలు వంటి పుస్తకాలు,సాహిత్యాంశాలపై సాహిత్య మొర్మరాలు, పాత పాళీ,కొత్త పాళీ వంటి గ్రంథాలు,విజయ విలాప కావ్యం పై హృదయోల్లాస వ్యాఖ్య వంటివి ఆయన రచించారని అన్నారు.1919 లో మిత్రులతో కలసి వేగుచుక్క గ్రంథాలను స్థాపించారు."కాగడా " వంటి వార్తా పత్రికలు ఆయన ప్రతిభకు నిదర్శనం.మాలపిల్ల,రైతుబిడ్డ, ఇల్లాలు,రోజులు మారాయి కీలుగుర్రం పల్లెటూరి పిల్ల పరమానందశిష్యుల కథ,వంటి సినిమాలకు సంభాషణలు అందించారని సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్ రాజ్యలక్ష్మి, యేసుబాబు మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడివెన్ను గ్రామంలో 8వ రాష్ట్ర పోషణ మాసం కార్యక్రమం...



**కృత్తివెన్ను,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని కృత్తివెన్ను మండలం గరిసపూడి పంచాయతీ తాడివెన్ను గ్రామంలోని అంగన్వాడి సెంటర్ నందు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సముద్రవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఎనిమిదవ రాష్ట్ర పోషణ మాసం అనే కార్యక్రమం సెప్టెంబర్ 17 వ తారీకు నుంచి అక్టోబర్ 16 తారీకు వరకు అన్ని అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఆరోగ్యకరమైన ఆహారం అనేది కేవలం మహిళల బాధ్యత మాత్రమే కాదని కుటుంబ సభ్యులుగా పురుషులు కూడా పోషకాహారం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడంలో బాలింతలకు, గర్భవతులకు పురుషులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కార్డులు పంపిణీ



**అవనిగడ్డ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలోని తీర గ్రామాలకు చెందిన చేపల వేట ఇంజిన్ బోట్లు నడిపే 44మంది మత్స్యకారులకు హైస్పీడ్ డీజిల్ వినియోగం కోసం సబ్సిడీ కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ హెచ్.ఎస్.డీ సబ్సిడీ కార్డుల ద్వారా వేటకు వెళ్లే మత్స్యకారుల ఇంజిన్ నావలకు నెలకు 300ల లీటర్లు డీజీలు కొనుగోలుకు ప్రతి లీటరుకు తొమ్మిది రూపాయలు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఈ సబ్సిడీని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార జిల్లా కో–ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కర్రి కృష్ణమూర్తి, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రతిభ, ఎఫ్.డి.ఓ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపాటూరి హైమవతి మరణం దిగ్భ్రాంతికారం

### -గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**గన్నవరం,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం, ముస్తా బాద్ గ్రామంలో ఆ గ్రామ ప్రముఖ వైద్యులు కీర్తిశేషులు డా కొండపా టూరి తిరువళ్ళూరు తమ్ముడు శ్రీహరిరావు సతీమణి హైమవతి (83 సం) ఈ రోజు తెల్లవారు జామున గుండెపోటుతో తన ఇంటిలోనే మరణించారు. ఈమే కు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ముస్తాబాద గ్రామంలో లోని ఆమే భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఆ సందర్భంగా ఆమే మాట్లాడుతూ హైమవతి కుటుంబానికి ప్రధానంగా డా తిరువళ్ళూరు అంటే గ్రామంలోని ప్రజలకు వైద్యం తోపాటు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అనేక రకాల పనులు చేయించారని ఆమే అన్నారు.ఆ కుటుంబం అంటేనే ప్రజలలో అందరికీ మంచి అభిప్రాయం ఉన్నది.ఈమె మరణం గ్రామానికి తీరని లోటు అని ఆమే మరణానికి నివాళి అర్పిస్తూ ఆ కుటుంబానికి సంతాపాన్ని తెలియ జేస్తున్నా అన్నారు. అంతిమ యాత్రలో ఆ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అన్నవరపూ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు సాంబశివరావు, చిన్నా, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్ సాధనవిహార్ లో వరదబాధితులను సంరక్షించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి



**కాప్రా, సెప్టెంబర్ 19:(వార్తా ప్రభ)**కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాప్రా చెరువు వద్ద ఉన్న సాధనవిహార్ కాలనీలో వరదనీటిలో చిక్కుకున్న వలస కార్మికులను సంరక్షించినకార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కాప్రా చెరువు నాలా నుండి వరదనీరు సాధన విహార్ కాలనీలో ఇళ్లలోకి చేరడంతో భయబ్రాంతులకు గురైన వలస కార్మిక కుటుంబాలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు. స్థానికుల ద్వారా విషయం తెలుకుని వెంటనే అక్కడికి చేరుకుని హైడ్రా, డి ఆర్ ఎఫ్, మరియు జిహెచ్ఎంసి సిబ్బందికి సమాచారమిచ్చి, వారిని పిలిపించి ఇళ్లలో చిక్కుకున్న వలసకార్మికులను కుటుంబాలను రక్షించి, వారికి పునరావాస ఏర్పాట్లు చేశామన్నారు. సుమారు 150మంది వరదభాదితులకు భోజనం ఏర్పాట్లు చేసి, ఇళ్లలోకి చేరిన వరదనీటిని సిబ్బంది సహకారంతో తొలగించామన్నారు.సాధనవిహార్ కాలానీవాసులు సమయస్ఫూర్తితో సకాలంలో సహాయక చర్యలు చేపట్టామని, సహాయక చర్యలకు సహకరించిన కాలనీ వాసులను, హైడ్రా, మరియు డి ఆర్ ఎఫ్, జి హెచ్ ఎం సి, సిబ్బంది మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులను అభినందిస్తూ, ఎలాంటి విపత్తు సంభావించినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కాప్రా చెరువు నాలా పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని,సహాయక సిబ్బందికి సమాచారమిచ్చి తాను స్వయంగా సహాయక చర్యలలో పాల్గొని ఆదుకున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి వలస కార్మిక కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సహాయక చర్యలలో సాధన విహార్ కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ జిల్లా ఏ ఎం సి డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్,సామంత్ కుమార్, తన్నీరు శ్రీహరి,హేమంత్, శక్తి, విజయ్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకుల సంతోష్, మనోజ్ కుమార్, దయానంద్, యశ్వంత్, అభివర్మ, కన్నా, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

● శివ సింగ్ రాందీన్ ఆధ్వర్యంలో మీనా లాల్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (వార్తాప్రభ):**ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్ అధ్యక్షతన గోపనపల్లి తండా లో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచి,ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ క్లీన్ ఇండియాను సాధించాలన్న సత్సంకల్పంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ మిషన్ కు శ్రీకారం చుట్టారని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో గుర్తుచేశారు.బహిరంగ మలవిసర్జనను అరికట్టడం,పారిశుధ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఈ మహా ప్రస్థానం కొనసాగిందని తెలిపారు. ఇప్పటివరకు 10 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించబడి,6 లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా మారడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ విజయవంతం కావచ్చని సూచించారు.జిహెచ్ఎంసి నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్తను వేయాలని,రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణతో పాటు నగర సౌందర్యానికి కూడా ముడిపడి ఉందని వివరించారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.పరిశుభ్రత ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని,నగరానికి మంచి పేరు వస్తుందని,ప్రపంచవ్యాప్తంగా భారత్‌కు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి క్లీన్ ఇండియా మిషన్‌ను తన బాధ్యతగా భావిస్తేనే నిజమైన స్వచ్ఛ భారత్ సాధ్యమని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రజలకు సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్ సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, నరసింహారావు,శేఖర్,సుమన్, తిరుపతి,శ్రీకాంత్ రెడ్డి,శ్రీను, రాజు,కృష్ణ నాయక్,గోవింద్, విజయ్,కళ్యాణ్,విశాల్ సింగ్ స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ హైదరాబాద్

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూమా పాల్, 59వ ఘనంగా జన్మదిన వేడుకలు



**జవహర్ నగర్, సెప్టెంబర్, 19:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూమా పాల్ 59వ పుట్టినరోజు వేడుకలను జన్మభూమి నగర్ కృష్ణవేణి హై స్కూల్లో బడి పిల్లల మధ్య కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలువాలతో సన్మానించి పిల్లలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ భూమా విజయ పాల్ , కరెస్పాండెంట్ జాన్ శేషారావు, ప్రిన్సిపల్ చింతల సప్ప, సీనియర్ జర్నలిస్ట్ చింతల విజయ్ కుమార్, జీనుక రఘు, ఉపాధ్యాయురాలు ఉమా, మాధవి, ప్రీతి, కీర్తన, షాలోమ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేయించిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,



**కీసర, నాగారం, సెప్టెంబర్ 19:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వీ నగర్ మెయిన్ రోడ్ లో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డుపై గుంతలు పడిన విషయం అక్కడి ప్రజలు వాట్సాప్ గ్రూప్ లో పెట్టిన వెంటనే నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి వెనువెంటనే స్పందించి శుక్రవారం ఉదయం వారు ఆ స్థలాన్ని సందర్శించి వెంటనే నాగారం డిఈ కి ఫోన్ చేసి సమస్యని వివరించారు. డిఈ కూడా సానుకూలంగా స్పందించి 24 గంటలలో వెంటనే రోడ్డు ని మరమ్మత్తు చేపిస్తా అని చెప్పడం జరిగింది. ఇట్టి విషయమై వెంటనే స్పందించి ప్రజా సమస్యల మీద ముప్పు శ్రీనివాసరెడ్డి చూపిస్తున్న చొరవకి ప్రజలు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు మర్రెడ్డి సతీష్ రెడ్డి, ముప్పు రాజి రెడ్డి, ప్రవీణ్, లక్ష్మారెడ్డి, రమేష్ రెడ్డి, నాగేశ్వరావు, రఘు, అదుల సత్తయ్య, దాసరి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ పే కమిషన్ అమలులో జాప్యంపై రైల్వే ఉద్యోగుల ధర్నా..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్దెత్తున ధర్నా రైల్వే ఉద్యోగులు శుక్రవారం నిర్వహించారు కేంద్రప్రభుత్వం ఎనిమిదవ పే కమిషన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ విధమైన కార్యాచరణ చేపట్టక పోవడం వలన,అల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు, భద్రాచలం రోడ్ బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్దెత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు పది సంవత్సరాలకు ఒకసారి అమలైయే పే కమిషన్ లో జాప్యం, మరోవైపు అధిక ధరలు అరకొర జీతాలతో కార్మిక లోకంలో తీవ్రనిరాశ నెలకొంది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశిస్తూ బ్రాంచ్ సెక్రటరీ ఖాజాబాబా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పే కమిషన్ కమిటీ ఏర్పాటుచేసి జనవరి 2026 నుండి పే కమిషన్ అమలు చేయిని పక్షంలో పెద్దఎత్తున మునుముందు ధర్నాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ కా. గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రామారావు, శంకర్, సంపత్, ఉదయ్, రవి, లక్ష్మణ్, పవన్, రామ్మోహన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సక్రూ సబవత్ సేవలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (వార్తాప్రభ ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి తండాలో గల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 37 సంవత్సరాలుగా విద్యారంగంలో తన అహర్నిశల కృషితో విశిష్ట సేవలందించిన ప్రధానోపాధ్యాయులు సక్రు సబవత్ ఉద్యోగ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని,వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం జ్ఞానం పంచేవారే కాకుండా సమాజానికి దిశానిర్దేశకులు,విద్యార్థుల భవిష్యత్ శిల్పులు అని అన్నారు. సక్రు సబవత్ తన దశాబ్దాల విద్యా ప్రస్థానంలో అనేక తరాలను సన్మార్గంలో నడిపించి, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.ప్రతి గ్రామ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని,విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. అదనంగా,ఉపాధ్యాయులే దేశాభివృద్ధికి మూల స్తంభాలు అని, వారి త్యాగం,కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్ సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్,నరసింహారావు ,శేఖర్,సుమన్,తిరుపతి,శ్రీకాంత్ రెడ్డి, శ్రీను,రాజు,కృష్ణ నాయక్,గోవింద్,విజయ్,కళ్యాణ్,విశాల్ సింగ్ స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన..

## మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్





**జవహర్ నగర్, 19:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ పాపయ్య నగర్ కాలనీ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాపయ్య నగర్ కాలనీ మొత్తం నీట మునగడం జరిగింది.కె. విక్రమ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి గత పది సంవత్సరాలుగా పాపయ్య నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఇళ్లలోకి నీరు చేరడంతో భయంతోఆందోళనకు గురైన విక్రమ్ కుమార్ తల్లి కె. రాధా బాయ్ గుండెపోటు రావడంతో చనిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ వచ్చి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అంత్యక్రియల నిమిత్తం. 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూఈ సంఘటన ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని అలాగే పాపయ్య నగర్ కాలనీకి శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేస్తామని హామీఇవ్వడం జరిగింది. పలు కాలనీలను సందర్శించి తగిన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లపు రవి, విజయ్ కుమార్ , జె. జయ, భారతి, బాల ముదిరాజ్, ఎన్. మల్లేష్ ,సందీప్ ముదిరాజ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం





**నిజాంపేట్ సెప్టెంబర్ 19, (వార్తాప్రభ)** : బతుకమ్మ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట, రాజీవ్ గృహ కాల్ప లో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి ( రాధ) నిర్వహించిన 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ముఖ్యతిథులుగా కార్మిక, గనుల శాఖామంత్రి డా ఎ.ఐ గడ్డం . వివేక్ వెంకట స్వామి , తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రాం రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్%ఢ%డైమండ్ అధినేత శ్రీ పల బట్ల ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి 5000 రూ . స్కాలర్ షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కె. సరిత, శ్రీదేవి ,అరుణ , రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణి నగర్ కాలనీ ముంపుకు ఎమ్మెల్యే,కార్పొరేటర్ లే బాధ్యులు

మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్19(వార్తాప్రభ):**ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాలానగర్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలైన కల్యాణి నగర్ కాలనీ ముంపుకు గురైందని ఇలాంటి విపత్తుకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిలే కారణమని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆరోపించారు.గురువారం రాత్రి కృష్ణ వర్షం కారణంగా కల్యాణి నగర్ ముంపునకు గురైన విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ అన్నతో మాట్లాడి,ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య సహకారంతో హైడ్రా టీంను రంగం లోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి తన వంతు కృషి చేశారు.ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులని ఆరోపించారు.ఈ సమస్య ఎప్పటినుండో ఉందని,శాశ్వత పరిష్కారం కోసం ఎప్పుడు ప్రత్నించలేదని అన్నారు. కేవలం కాలనీ ఓట్ల రాజకీయం చేశారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అధికారుల దృష్టికి సమస్యను తీసుకొనివెళ్ళి శాశ్విత పరిష్కారం చూపిస్తాం అని అన్నారు. వరద నీటిని హైడ్రా టీంతో నీటిని మోటార్ సహాయంతో తోడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించిన యుగంధర్ రెడ్డికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ ప్రెసిడెంట్ వసంత్ రావు,మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ నాగరాజు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్,కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్,శ్రీనివాస్ గౌడ్,మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్,ఖాదర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19, (వార్తాప్రభ)** : విజయదశమి శ్రీ దేవి శరన్నవరాత్రులు సమీపిస్తున్న వేళ ఉత్సవాలకు రావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద సూరారం శ్రీ కట్టమైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్ గారు, ఈవో కృష్ణమాచార్యులు, మాజీ కౌన్సిలర్ జయరాం, ఆరిఫ్, కే శంకర్, గంగారం, శ్రీనివాస్, జహంగీర్ తదితరులు ఉన్నారు.



## మహిళల ఆరోగ్య పరిరక్షణ తోనే కుటుంబ వ్యవస్థ బలోపేతం సాధ్యం

మహిళలు ఆరోగ్య సంరక్షణకే స్వస్థ నారీ స్వశక్ పరివార్ అభియాన్

జగిత్యాల జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో ఎన్ శ్రీనివాస్

**జగిత్యాల, సెప్టెంబర్ 19 (వార్తాప్రభ):**:మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి మూలాధారమనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వస్థ నారీ స్వశక్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు జగిత్యాల జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో ఎన్ శ్రీనివాస్ అన్నారు.స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా పట్టణంలోని జై శెట్టి రాం వేల్ యూజి పిహెచ్సీలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో జగిత్యాల జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో ఎన్. శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మహిళలకు, కిశోర బాలికలకు, గర్భిణీ, స్త్రీలకు వచ్చే వివిధ ఆరోగ్య సమస్యలకు పరీక్షించి మందులు అందజేశారు.

## సత్యసాయి సేవాసమతి ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు



**హైదరాబాద్ :సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సత్యసాయి సేవాసమతి వెస్ట్ మల్కాజ్ గిరి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యాజ్యోతి కార్యక్రమంలో భాగంగా మహిళా విభాగం చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ విజయ్ కుమార్ ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ విజయలక్ష్మి మనోరమ ఏవి స్వామి శంకర్రావు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీ అడగడమే ఆలస్యం.. రైట్ రైట్ అంటున్న కేంద్రం

ఏపీ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ఆలోచన సంపూర్ణంగా మారినట్లే కనిపిస్తోంది. గతంలో రాష్ట్రానికి ఏం కావాలన్నా కొర్రీలపై కొర్రీలు వేసిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు ఏది కావాలంటే అది సమకూర్చుతూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినా.. 2014-19 మధ్య ఏపీ అభివృద్ధి పనులు, రుణాలు, ప్రత్యేక హోదా, ప్యాకేజీ ఇలా చాలా అంశాల్లో కేంద్ర సహకారం సరిగా అందేది కాదన్న ప్రచారం ఉంది. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందని అంటున్నారు. దీనికి తాజా ఉదాహరణ రాజధాని అమరావతి కోసం మరో రూ.14,200 కోట్ల రుణం సమకూర్చుకునేందుకు కేంద్రం అంగీకరించడమేనని చెబుతున్నారు.రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి అదనంగా రూ.14,200 కోట్లు తెచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఏపీ రాజధాని నిర్మాణానికి రూ.15 వేలకోట్లు అప్పుగా ఇచ్చేందుకు అంగీకరించాయి. ఆరేళ్ల వ్యవధిలో దశల వారీగా ఈ రుణం మంజూరు చేయడానికి అంగీకారం కుదిరింది. తొలి విడత రుణం కూడా ఇప్పటికే అందిందని చెబుతున్నారు. ఈ రుణానికి అదనంగా ఇప్పుడు మరో రూ.14,200 కోట్లు ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ముందుకొచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.రాజధానిలో మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణానికి దాదాపు రూ.91 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నిధులలో సగం అప్పుగాను, మిగిలిన సగం భూములు విక్రయించడం ద్వారా సమీకరించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రపంచ బ్యాంకు నుంచి రూ.15 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.11 వేల కోట్ల, జర్మన్ బ్యాంకు నుంచి రూ.5 వేల కోట్లు సేకరించారు. దీంతో మూడో వంతు నిధులు సమకూరినట్లైంది. మొత్తం రూ.91 వేల కోట్లకు గాను ప్రస్తుతానికి రూ. 31 వేల కోట్లు రుణానికి ఒప్పందాలు కుదిరాయి. ఇప్పుడు మరో రూ.14,200 కోట్లు సమకూరడంతో సగం మొత్తం అందుబాటులో ఉన్నట్లే అయిందని అంటున్నారు.రాజధాని నిర్మాణానికి ఇంకా రూ.41 వేల కోట్లు సేకరించాల్సివుందని అంటున్నారు. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్ననిధులతో తొలి విడత ప్రణాళిక పూర్తి స్థాయిలో అమలు చేయొచ్చని అంటున్నారు. రాజధాని రైతుల ప్లాట్లను అభివృద్ధి చేయడంతోటు రోడ్లు, కరెంటు, నీరు సరఫరా, ప్రభుత్వ కాంప్లెక్స్ ల నిర్మాణం పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి ఈ ఏడాది మేలో ప్రధాని రెండో సారి కొబ్బరికాయ కొట్టారు.

## విజయవాడ ఉత్సవ్ విజయవంతానికి విఘ్నేశ్వరుని ఆశీస్సులు కోరిన ఉత్సవ్ కమిటీ సభ్యులు

**శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో వినాయకుడిని దర్శించుకున్న ఎంపీ కేశినేని శివనాథ్, ముత్తవరపు మురళీ కృష్ణ**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలోని కెనాల్ రోడ్‌లో గల శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ముత్తవరపు మురళీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ సన్నిధిలో ఎంపీ కేశినేని శివనాథ్, మురళీ కృష్ణ వినాయక స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను స్వామివారి కి సమర్పించారు. అనంతరం వీరికి వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, విజయవాడ ఉత్సవ్ రాష్ట్రానికి గర్వకారణం కానున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుక. ఎలాంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరగాలని విఘ్నేశ్వరుని ప్రార్థించాను. ప్రజలందరి భాగస్వామ్యం, ఆశీర్వాదాలతో ఇప్పటికే నగరంలో పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.అలాగే యువత నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవంలో పాల్గొని విజయవాడ సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించాలని పిలుపునిచ్చారు. విజయవాడ ఉత్సవ్ ద్వారా స్థానిక కళాకారులకు, సాంస్కృతిక ప్రతిభలకు వేదిక లభిస్తుందని, నగర పర్యాటకానికి మరింత గుర్తింపు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి బెజవాడ కనకదుర్గమ్మ దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (డిప్యూటీ సీఎం) ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ని కలిసిన దుర్గగుడి ఈవో శ్రీ వి.కె. శీనా నాయక్. ఈవో, దేవస్థానం అర్చక బృందంతో పాటు దసరా ఉత్సవాల ఆహ్వానం పలుకుతూ ఉప ముఖ్యమంత్రి కి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి దసరా మహోత్సవముల పూర్తి వివరములు తెలియజేశారు.

## రాష్ట్రం భవన నిర్మాణ రంగంలో మునుముందు దూసుకుపోతుంది

- విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఎ కన్వెన్షన్ సెంటర్ లో నారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షో కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈనెల 19,20,21 మూడు రోజులపాటు జరగనున్న అమరావతి ప్రాపర్టీ షో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రాపర్టీ షోను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగాఎంపీ కేశినేని కేశినేని శివనాథ్ చిన్ని మీడియా తో మాట్లాడుతూనారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షో నిర్వహించడం సంతోషమన్నారు.సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు ప్రాపర్టీ షో ఎంతగానో ఉపయోగపడుతుందనిఅమరావతి నగరం భవిష్యత్ లో ఎలా ఉండబోతోందో ప్రాపర్టీ షోలో ప్రదర్శించారని అభినందించారు.ఇండియాలోనే అమరావతి అందమైన నగరంగా రూపుదిద్దుకోబోతోందనిఅమరావతి ప్రాంతంలో పెట్టుబడి పెడితే మంచి భవిష్యత్ ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే రియల్ ఎస్టేట్ రంగానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఇప్పటికే నాలా చట్టంలో బిల్డర్స్ కి వెసులుబాటు కల్పించామని దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని దీనివల్ల నిరుద్యోగులకు జీవనోపాధి కలుగుతుందన్నారు.జిడిపి లో రియల్ ఎస్టేట్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అభినందించారు.రియల్ ఎస్టేట్ రంగంలో ఏదైనా సమస్య ఉంటే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలి అనే వారికి ప్రాపర్టీ షో మంచి అవకాశమని ప్రతిఒక్కరు ఆ దిశగా అడుగులు వేయాలని సలహా ఇచ్చారు. నగర వాసులు ప్రాపర్టీ షోను సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.

## సుందరయ్య నగర్ కట్ట విస్తరణ పనులు శరవేగంగా జరగాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం**







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుందరయ్య నగర్ కట్ట విస్తరణ పనులు శరవేగంగా జరగాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అజిత్ సింగ్ నగర్, పైపుల రోడ్డు, సుందరయ్య నగర్ కట్ట, ధర్నా చౌక్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుందరయ్య నగర్ కట్ట విస్తీర్ణ పనులు శరవేగంగా జరగాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రస్తుతం ఉన్న 60 అడుగుల రోడ్డును 80 అడుగుల రోడ్డుగా మారుస్తున్న సందర్భముగా 20 అడుగుల విస్తరణ ప్రభావిత 240 ఇళ్ల నివేదికను రెవెన్యూ శాఖకి సమర్పించాలని, వెరిఫికేషన్ తర్వాత రెవెన్యూ శాఖ నుండి వచ్చే జాబితా ఆధారంగా ఇళ్ళను కేటాయించాలని అధికారులను ఆదేశించారు.తదుపరి ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్లో ఉన్న ప్రజలతో మాట్లాడి, వారితో అక్కడున్న వసతులు ఎలా ఉన్న ఇటువంటి అంశాలపై వారితో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ ను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె సంజయ్ రత్నకుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రికను కనకదుర్గమ్మకు సమర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్

**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో విజయవాడ ఉత్సవ్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్, ముత్తవరపు మురళీకృష్ణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రికను అమ్మవారికి సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ శివనాథ్ కి ఆలయ ఈవో శీనా నాయక్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రిక ను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరికి వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలతో ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావాలని కాంక్షిస్తూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. విజయవాడ సాంస్కృతిక వైభవం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టడమే తమ లక్ష్యమని, కనకదుర్గమ్మ కటాక్షంతో ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందనే నమ్మకం ఉందని తెలిపారు. అలాగే విజయవాడ సాంస్కృతిక విలువలను ప్రోత్సహించేలా, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పాల్గొని విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ - నున్న లో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, నున్నా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మొదటి అంతర్జాతీయ సదస్సు (ఐ సీ ఈ టీ పీ ఎల్ ఎస్ - 2025) ఘనంగా ప్రారంభమైంది.ప్రారంభ సమావేశం సదస్సు కన్వీనర్ డాక్టర్ పి.వి.ఎల్.ఎన్. ఫణి నివేదికతో ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు అమెరికా నుంచి కూడా మొత్తం 328 పరిశోధనా పత్రాలు అందగా, వాటిలో కేవలం 112 పత్రాలు మాత్రమే ఎంపిక చేసి ప్రదర్శన మరియు ప్రచురణకు ఆమోదించబడ్డాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, అధ్యాపకులు, విద్యార్థులలో పరిశోధనాసక్తిని పెంపొందించే దిశగా కళాశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని అన్నారు. కార్యదర్శి ఎన్. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను నిర్వహిస్తూ విద్యార్థులు మరియు అధ్యాపకులను నిరంతరం ప్రోత్సహిస్తాము" అని తెలిపారు. ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు డాక్టర్ రాజా సంతోష్ పరిశోధనా పత్రాల పరిశీలన మరియు సమీక్ష విధానం వివరించారు.విట్ అమరావతికి చెందిన ప్రొఫెసర్ అనిల్ విట్టల్ రావు, ప్రధానోపన్యాసంలో డేటా ఇంజినీరింగ్లో వస్తున్న కొత్త ఆవిష్కరణలు మరియు డేటా భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగించారు. "రాబోయే రోజుల్లో డేటా భద్రతపై మరింత పెద్ద సవాళ్లు ఉంటాయి. వ్యక్తిగత సమాచారం సురక్షితంగా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి, ముఖ్యంగా ప్రైమరీ అకౌంట్లలో కాకుండా ఇతర అకౌంట్లలో బ్రౌజ్ చేయడం మంచిది" అని ఆయన సూచించారు.నిట్ వరంగల్కు చెందిన ప్రొఫెసర్ అంబా ప్రసాద రావు, ముఖ్య ప్రధానోపన్యాసంలో "ఆల్టర్నేట్ ఫ్యూయల్స్ -ది ఎమర్జింగ్ ట్రెండ్స్" అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలు గృహ, పారిశ్రామిక, రక్షణ మరియు అంతరిక్ష రంగాల్లో ఎంత ప్రాముఖ్యం సంతరించుకున్నాయో వివరించారు. కార్యక్రమం లో అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం సదస్సు ప్రొసీడింగ్స్ ను విడుదల చేసి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు పలు ప్రాంతాల నుండి వచ్చిన పరిశోధకులు తమ పత్రాలను ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ విధానాల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డీన్-ఐ క్యూ ఏ సీ ప్రొఫెసర్ సి. హెచ్. కిశోర్ రెడ్డి, సిఎస్ఇ విభాగాధిపతి టి. కిశోర్ రెడ్డి, ఈసిఇ విభాగాధిపతి జి. శేఖర్ రెడ్డి, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై ఫార్మసీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ఈగల్ టీం సీఐ రవీంద్ర**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఈగల్ టీ చీఫ్ ఆకే రవికృష్ణ ఆదేశాలతో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ సీఐ ఎం రవీంద్ర పాల్గొని మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు భవిష్యత్ లో ఫార్మసీలలో ఉద్యోగం చేసేటప్పుడు ప్రిస్క్రిప్షన్ లేనిదే ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ విక్రయించకూడదని,వివిధ డ్రగ్స్ తయారీ కంపెనీ లలో పనిచేసేటప్పుడు సింతటిక్ డ్రగ్స్ లాంటి ఇల్లీగల్ వ్యవహారాలపై ఈగల్ టీంకు సమాచారం అందించాలని కోరారు. సమాజం లో ఫార్మసిస్ట్ ప్రాముఖ్యతను వివరించారు.డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్సైవీరాంజనేయులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డెర వారి వీధిలో రూ 9.6 లక్షలతో నూతన మంచినీటి పైపులైను ఏర్పాటు

**44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి**



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 19: (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక 44వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్ వద్ద వడ్డెర వారి వీధిలో 9.6 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా మంచినీటి పైపులైను ఏర్పాటు చేస్తున్నట్లు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. శుక్రవారం మంచినీటి పైపులైను పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి లాంచనంగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ పాత పైప్ లైన్ పాడైపోయి ప్రజలకు మంచినీటి విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే ప్రజల సంక్షేమం దృష్ట్యా కొత్త మంచినీటి పైప్ లైన్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకొని ఈరోజు పనులు ప్రారంభించడం జరిగిందని ఆమె వివరించారు. 44వ డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి నాయకత్వంలో డివిజన్ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. తెలుగుదేశం 44వ డివిజన్ నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ డివిజన్లో అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు, కొండ ప్రాంతంలో మెట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నాయకత్వంలో విజయవాడ నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు,క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, స్థానిక పెద్దలు వీరంకి సత్యనారాయణ, కుంభ జోజ్జి,వల్లపు రాము,గుంజ యేసురాజు, విఎంసి ప్లంబర్ దుర్గారావు, కాంట్రాక్టర్ వెంకటరత్నం , స్థానికులు పాల్గొన్నారు.

## ఏపీ రేరా నూతన చైర్మన్ శివారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ (ఏపీ రేరా ) నూతన చైర్మన్ గా నియమితులైన ఎ శివారెడ్డి కి మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ రేరా నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శివారెడ్డి తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుజనా చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సుజనా చౌదరి , సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,శివారెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. శివారెడ్డి సారధ్యంలో "ఏపీ రేరా" అభివృద్ధి పథంలో పయనించాలని వారు ఆకాంక్షించారు..

## జాతీయస్థాయి ఎన్ సి సి క్యాంప్ నకు కెబిఎన్ విద్యార్థి ఎంపిక



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 19:(వార్తా ప్రభ ప్రతినిధి)** అక్టోబరు నెలలో గుజరాత్ లో జరుగబోయే స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపునకు ఆంధ్రప్రదేశ్ నుంచి తమ విద్యార్థి సార్జంట్ సిహెచ్.టి.ఎన్. సుభాష్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డ్రిల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచటం ద్వారా రాష్ట్రంలోని అన్ని బెటాలియన్ల నుంచి తమ విద్యార్థి ఒక్కడే ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా ఈ క్యాంపునకు ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ క్రమశిక్షణతో కఠిన సాధన చేసిన సుభాష్ ను అభినందించారు. ఐజిసి ఆర్ డి సి పెరేడ్ కు ఎంపికైన ఎన్ సి సి విద్యార్థులు టి.బి.ఎన్. శ్రీనివాస్ (బీకాం మూడవ సంవత్సరం), కె.స్రవంతి (బి.ఎ. మూడవ సంవత్సరం)లను కూడా అభినందించి, బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారి కెప్టెన్ కెపిటి విజయభాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, బీఈడీ కళాశాల కార్యదర్శి మాజేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దసరా ఉత్సవాల ఆహ్వానం పత్రికఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో ఘనంగా నిర్వహించనున్న శ్రీ కనకదుర్గమ్మ వారి దసరా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి అందించారు. దుర్గగుడి ఈవో వి.కె. శీనా నాయక్. దేవస్థానం అర్చక బృందంతో పాటు కలిసి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కి దసరా పండుగ కి ప్రస్తుతం కొనసాగుతున్న ఏర్పాట్ల పురోగతిని వివరించారు.

# శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం రూ. 6,02,694 /- లు



**గుడివాడ : సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన హుండీలను దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో గురువారం తెరిచి లెక్కించారు. దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో దేవస్థానం హుండీలను తెరిచి దేవస్థానం కాలక్షేపం మండపంలో భక్తులు లెక్కించారు. మే 19 నుండి సెప్టెంబర్ 18 వరకు మధ్యకాలంలో హుండీలను తెరిచి లెక్కించగా రూ. 6,02.694 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసులు తెలియజేశారు. స్వామివారి నవరాత్రి మహోత్సవాలు మరియు ఆదివారం నిర్వహించిన అఖండ అన్న సమారాధన విజయవంతం చేసిన భక్తులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, పలు ధార్మిక సంస్థల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధికి విరాళం..**శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం గుడ్లవల్లేరు మండలం, పెసరమిల్లి గ్రామం వాస్తవ్యులు అల్లూరి రామ శాస్త్రులు, లలితాదేవి దంపతులు రు॥ 25,116/-లు విరాళముగా దేవస్థానం చైర్మన్ సాయన రాజేష్ కు అందచేసిన్నట్లు ఈ.ఓ. వై శ్రీనివాసరావు (వాసు) బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారిని దేవస్థానం అర్చకులు ఆశీర్వదించి శేష వస్త్రం, ప్రసాదం అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పి.వి. మురళి తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య వర్షపు నీరు విష సర్పాలు

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ)** పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు, వరదల వల్ల ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలబడటం వల్ల, దుర్వాసన, దోమల బెడద తో ఇబ్బందులకు గురవుతున్నామని. ఇప్పటికే పట్టణంలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. వరదలు వచ్చి పోయిన కాలనీలో కనీసం బ్లీచింగ్ కూడా చల్లలేదని, వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేక ఖాళీ స్థలాల్లో నిలబడుతున్నాయని, దీనివల్ల కంపచెట్లు పెరిగిపోవడంతో విష సర్పాలు ఇళ్లల్లోకి వస్తున్నాయని వర్షపు నీరు బయటకెళ్లేందుకు చర్యలు తీసుకొని విష జ్వరాల బారి నుండి తమను కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

**కాలనీలో సమస్యలు పట్టించుకోని కౌన్సిల్** తమ కాలనీలో సమస్యలపై ప్రస్తుత కౌన్సిల్ ఏర్పడినప్పటి నుండి కోరుతున్నా, త్వరలో కౌన్సిల్ పదవీకాలం ముగుస్తున్నప్పటికీ ఎక్కడికి సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చేసిన ఫిర్యాదులు సైతం పక్కన పడేస్తున్నారని. ఎన్నికల సమయం లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి హడావుడి చేసే నాయకులు ఎవరూ కనీసం కౌన్సిల్ సమావేశంలో తమ సమస్యలు ప్రస్తావించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, నూతన విద్యుత్ స్తంభాలు లైట్లు, విద్యుత్ సమస్యల వంటివి కూడా పట్టించుకునే నాధుడు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలనీలో సమస్యలు తీరుతాయో లేదో వేచి చూడాల్సి ఉంది.

# నేటి విద్యా విధానం తో అద్భుతాలు సాధ్యం : శ్యామ్.



**కాకినాడ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** నేటి విద్యా విధానాన్ని సకాలంలో వినియోగించుకోవడం ద్వారా అద్భుతాలను సృష్టించడానికి విద్యార్థులకు ఎంతో వీలు ఉంటుందని శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి శ్యామ్ అన్నారు రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం శుక్రవారం సాయంత్రం క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో శ్యామ్ ను సమావేశానికి ధర్మారెడ్డి పరిచయం చేశారు విద్యా పోకడలు పరిణామాలు అంశంపై శ్యామ్ ప్రసంగించారు శ్యామును రోటరీ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు అసిస్టెంట్ గవర్నర్ అప్ప సాని కృష్ణకుమారి నేతృత్వంలో బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అంద చేశారు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే ప్రస్తుత విద్యా విధానంలో అందుబాటులో ఉన్న అన్ని విషయాలను గ్రహించడమే కాక వాటిని సద్వినియం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు విద్యార్థుల్లో పోటీతత్వం పెంచడం ద్వారా వ్యక్తిగతంగా వారి జీవితాలతో పాటు సమాజానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని శ్యామ్ చెప్పారు శ్యామ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను పొందడమే కాక కుటుంబాలకు మంచి పేరు తీసుకొస్తున్నారని శ్యామ్ న్నారు. తమ సంస్థ స్థాపించి సిల్వర్ జూబ్లీ చేసుకున్న సందర్భంగా ఇటీవల విడుదలైన ఫలితాలలో అద్భుత విజయాలను నమోదు చేసి తెలుగు రాష్ట్రాలలో సంస్థకు మంచి గుర్తింపు పేరు తీసుకువచ్చారని దానితోపాటు విద్యార్థులకు తమ తమ జీవితాలలో అనుకున్న లక్ష్యాలను సాధించామన్న ఆత్మ తృప్తి పొందారని శ్యామ్ చెప్పారు విద్యార్థి దశలో కష్టించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఫలితాలను అందుకోగలరని విశ్లేషించారు పోటీ పరీక్షలలో పాల్గొంటు న్న విద్యార్థులకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందివ్వడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడమే కాక విద్యార్థుల పట్ల ప్రత్యేకతలు తీసుకున్నామని దానివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లలో సుమారు 67 33 మంది కి ఉద్యోగాలు వచ్చాయని శ్యామ్ చెప్పారు యువత దశలో ఉన్న విద్యార్థులు వారి ఆలోచన విధానం విద్య పైన మరియు శిక్షణ పైన ఉండాలన్నదే తమ అభిప్రాయమని అందుకోసం రోజుకి 8 గంటల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన చెప్పారు నేడు విద్యార్థులలో నైతిక విలువలు పూర్తిగా కనుమరుగవుతుందని ఆందోళన చేశారు తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విజయం నేర్పించాలన్న భావన ఉండాలని సూచించారు విద్యార్థుల్లో మంచి మార్పు వచ్చినప్పుడు సమాజానికి కూడా ఎంతో మేలు చేకూర్తుంది అన్న అభిప్రాయాన్ని శ్యామ్ వ్యక్తం చేశారు బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి శ్యామ్ ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు ఏటా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తూ సమాజానికి ఎంతో సహాయం చేస్తున్నారని చెప్పారు కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన కోశాధికారి ఉదయ చక్రవర్తి తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావుకు "లైఫ్ టైం అచీవ్‌మెంట్" అవార్డు

## కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

## నందం రామారావు సేవలు ప్రశంసనీయం - కలెక్టర్



**మచిలీపట్నం, సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావు, న్యూఢిల్లీకి చెందిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) నుండి లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఆయన స్వీకరించారు. మచిలీపట్నం నివాసి అయిన నందం రామారావు గత 60 సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్టమైన సేవలందిస్తూ, ప్రజాహితంకై నిరంతరం పోరాడుతున్న కలం యోధుడిగా గుర్తింపు పొందారు. ఆయన దేశవ్యాప్తంగా ఎంపికైన 9 మంది పాత్రికేయులలో ఒకరు. ఇటీవల విజయవాడలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఈ అవార్డును అందుకోవాల్సి ఉండగా, అనివార్య కారణాల వలన హాజరు కాలేకపోయారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ %-% "మీడియా రంగంలో నందం రామారావు సేవలు ప్రశంసనీయం. నేటి తరానికి ఆయన ఆదర్శం. పాత్రికేయులు సమాజానికి దిక్సూచి లాంటి వారు" అన్నారు. ఆయనను శాలువా, పూలమాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యుజె (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, సమాచార శాఖ పౌర సంబంధాల శాఖ రిటైర్డ్ అధికారి కంచర్ల జయరావు, సీనియర్ పాత్రికేయులు కూరేటి సతీష్, రామకృష్ణ, షరీఫ్, సుబ్రహ్మణ్యం, జీవన్, టీవీ రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాలు మారుతున్న మారని కాంటాక్ట్ కార్మికుల జీవితాలు

## తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు స్వతంత్ర కుమార్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలలో మాత్రం మార్పు రావటం లేదని, హామీలు ఇవ్వడం అమలు చేయకపోవడం ప్రభుత్వాలకు అలవాటుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు తెలుగు నాడు కాంటాక్ట్ కార్మిక సంఘం (కె -215). నిరసన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం నాడు డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ప్లాంట్ నందు తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు స్వతంత్ర కుమార్ మాట్లాడుతూ ఏపీ జెన్కోలో 1998 లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా, వయసుతో సంబంధం లేకుండా కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేశారని, కానీ నాటి నుండి నేటి వరకు అనేక ప్రభుత్వాలు మారినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులకు ఏ ప్రభుత్వము న్యాయం చేరదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాల సమస్యలపైన పోరాడేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, కార్య నిర్వాహక అధ్యక్షులు ఆకునూరి రత్నశేఖర్, కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ జాన్ షరీఫ్, కోశాధికారి జొన్నలగడ్డ రాజేష్ , కార్మికులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మ ఆట

## ఇళ్ల పంపిణీ చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మహమ్మద్ యాకూబ్



**తొర్రూరు సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తొర్రూరు పట్టణం కేంద్రంలోని గోపాల గిరి క్రాస్ రోడ్ లో నిర్మించిన డబల్ బెడ్ రూములు అర్హులైన పేదలకు ఇవ్వాలని శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద అర్హులైన పేద మహిళలందరూ బతకమ్మ ఆట ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకోబు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు సంయుక్తంగా మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయి అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వాలని సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేసామన్నారు. ఆయన అధికారుల్లో స్పందన లేకపోవడంతో అర్హులైన పేద మహిళలు డబల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మ పండుగను చేస్తూ, పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈరోజు నుంచి తొమ్మిది రోజులు బతకమ్మ నిరసనలు తెలుపుతామని విజయదశమి దసరా పండుగ రోజు అర్హులైన పేదలతో గృహప్రవేశాలు చేస్తామని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు హెచ్చరించారు. గత ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఈ ఇండ్లను ఆ ప్రభుత్వం ఇవ్వలేక, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ఈ ప్రభుత్వం అయినా ప్రజల పక్షాన ఉంటుందని పేదలందరూ ఆశిస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇచ్చిన మాటపై లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారు కోరారు. లేనియెడల విజయదశమి సందర్భంగా లబ్ధిదారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించి గృహప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, డొనక దరగయ్య, బొల్లం మమత, ధరావత్ యాకన్న, తిమ్మిటి రవి, ఎస్.కె అమీర్, కొమ్మనబోయిన యాకయ్య, డబల్ బెడ్ రూమ్ అర్హులైన పేద లు శ్రీలత, శోభ, ఎస్ కే సెమినా, వరలక్ష్మి, ఎండి అమీనా, అరుణ, నాగమణి, ధర్మయ్య, రేణుక, కరుణ శ్రీ, యకమ్మ, గద్దల మంజుల, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుపల్లిలో రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం




**చేజర్ల సెప్టెంబరు 19 (వార్తాప్రభ)** స్త్రీ శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించే ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా శుక్రవారం తూర్పుపల్లి సచివాలయం పరిధిలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నందు ఐసిడిఎస్ చేజర్ల సెక్టర్ సూపర్వైజర్ ఎం.పద్మ మాట్లాడుతూ పిల్లల యొక్క తల్లిదండ్రులను మరియు పురుషులందరినీ భాగస్వాములు గా చేసి పోషకాహారం గురించి తెలియజేయడం జరిగింది అని తెలిపారు. అలాగే వారి కుటుంబంలో ఉన్నటువంటి తల్లులు మరియు పిల్లలు సమతుల్య పోషకాహారం తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు చేజర్ల మండల టిడిపి సీనియర్ నాయకులు కొమ్మి సిద్దుల నాయుడు మరియు పీహెచ్ సి డాక్టర్ అలాగే ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఎంఎల్ హెచ్ పిలు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నదానం కు 10 వేలు, గో సంరక్షణకు 5 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 19( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో జరుగు అన్నదానం కు ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామం వాస్తవ్యులు చంద్రు రిత్విక్ శివ కార్తికేయ చౌదరి శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,000 రూపాయలు గోసంరక్షణకు 5000 రూపాయలు విరాళముగా ఆలయ అధికారులకు శుక్రవారం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పారాది వెంకటరమణ, సూపర్డెంట్ నాగేశ్వరరావు పాల్గొన్నారు వారికి ఆలయ ఇన్స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్, టి శశికపూర్ లు అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వాదం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు.

# మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ కు ఘన సత్కారం



**విజయవాడ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్ నియమితులైన సందర్భంగా, గౌసియా మస్జిద్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్ హసీమ్ బేగ్ ని శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో డాక్టర్ హసీమ్ బేగ్ నియామకం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అభిప్రాయపడ్డారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రుణాలు, వ్యాపార ప్రోత్సాహక పథకాల ద్వారా మైనార్టీ యువతకు నూతన అవకాశాలు కల్పించేందుకు ఆయన విశేష కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హసీమ్ బేగ్ మాట్లాడుతూ, మంత్రి కొల్లు రవీంద్ర , ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు , ఎంపీ బాలసౌరి , డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ లు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పారదర్శకత, సమర్పణ, సేవా భావంతో పని చేస్తానని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని అన్నారు. గౌసియా మస్జిద్ కమిటీ చేసిన సన్మానం తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందని, అందరి సహకారంతో మైనార్టీ సంక్షేమంలో మంచి మార్పులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుల్జార్, మసీదు ప్రెసిడెంట్ సర్దారి , వైస్ ప్రెసిడెంట్ హబ్బు, సెక్రెటరీ ఇక్బాల్ , ట్రెజరర్ మునీర్ , ముస్లిం పెద్దలు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు

## తొర్రూరు డి.ఎస్.పి కృష్ణ కిషోర్ పై చర్యలు తీసుకోవాలి




**తొర్రూర్ సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ)** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డిఎస్పి పై చర్య తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. సుమారు 15 సంవత్సరాలుగా దళిత విద్యార్థి సంఘాల నాయకులైన పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్ లు పనిచేస్తుండగా కావాలని అక్రమంగా మాపై కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో మాదిగ మాల లంజా కొడుకుల్లారా మీకెందుకురా ఉద్యమాలు అని బూటు కాలుతో తన్ని ఘోరంగా తిడుతూ కొట్టుతూ మా జాతిని అవమానించిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ పై చర్య తీసుకోవాలని బాధితులు కోరారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత జాతిని దళితులను అవమానించిన డీఎస్పీ కృష్ణ కిషోర్ దళిత సంఘాలు స్పందించాలని కోరారు. డిఎస్పి చర్యలు తీసుకుని ఎడల ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఓయూ నాయకులు గోరేటి రమేష్, రాము, వేల్పూగొండ సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సుబ్బరాజు జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్19(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్లో హెచ్ఎంటి హిల్స్ లో బిఆర్ఎస్ నాయకులు వెంకటసుబ్బారాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్ నగర్ డివిజన్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు కలిసిమెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటారని నాయకుడు సుబ్బరాజు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్యామల రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, పెద్ద భాస్కర్, వాళ హరీష్ రావు, రోజా, గోపరాజు శ్రీనివాస్, రాంబాబు రాజు, శివరావు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు స్వామి కి నివాళు లర్పించిన తన్నీరు నాగేశ్వరరావు



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 19( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతల గ్రామంలో హోంగార్డు జక్కులూరి స్వామి అనారోగ్యంతో మృతి చెందారు.. విషయాన్ని తెలుసుకొని శుక్రవారం వారి నివాసానికి వెళ్లి స్వామి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. అలాగే వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మార్కపూడి గాంధీ, నియోజకవర్గం వై సిపి నాయకులు వూట్ల నాగేశ్వరరావు, మల్లెంపాటి సతీష్, జక్కులూరి రాంబాబు, బత్తుల రామారావు, ఏసుపోగు శ్రీనివాసరావు, కోనంగి ముక్కంటి, బజార్ సాయి, కుక్కల శ్రీధర్, కోలికపోగు వెంకటేశ్వర్లు, పానుగంటి బ్రహ్మనాయుడు, గంగి పోగు రమేష్, చింతమాల లక్ష్మణ్, ఉసా సురేష్, జక్కులూరి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ పేటలో యాత్రికులకు అన్నదాన కార్యక్రమం

**అనుమసముద్రంపేట సెప్టెంబరు 19 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లో జరుగుతున్న శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి 252వ ఉరుసు గంధ మహోత్సవాల్లో సందర్భంగా ఏఎస్ పేట గ్రామానికి చెందిన రాజా శ్రీనివాసులు రాజా సుధీర్ రాజా బాలాజీ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్గాకు వచ్చే యాత్రికులు భక్తుల కోసం మెయిన్ బజార్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా భక్తులకు యాత్రికులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు ప్రతి ఏడాది గంధ మహోత్సవాలకు వచ్చే భక్తులు యాత్రికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే మెయిన్ బజార్లో రాజా సుబ్బారావు రాజా చైతన్యలు యాత్రికులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.



# పౌష్టికాహారంతోనే సంపుర్ణ ఆరోగ్యం - సిడిపివో కె.పుష్పలత

● గర్భవతులకు సీమంతాలు





**మైలవరం,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్ట్ సిడిపివో కె.పుష్పలత అన్నారు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం పట్టణంలోని మసీదు ఏరియాలోని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.జోజి కటాక్షం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ పోషకాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపివో పుష్పలత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె 1000 రోజుల సంరక్షణ, గర్భిణి, బాలింతలు రక్తహీనతకు గురికా కుండా తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు.ఈ జాతీయ పోషకాహార వారోత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నెలరోజుల పాటు జరుగుతాయని వెల్లడించారు. ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పౌష్టికాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాల గురించి గర్భిణీ,బాలింతలతో పాటు పురుషులకు సిడిపివో అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో పురుషులదే కీలకపాత్ర అన్నారు.విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి కె.శిరీష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు వ్యక్తి గత శుభ్రతతో పాంటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.సమయానికి తప్పనిసంగా పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు.అనంతరం జాతీయ పోషకాహార వారోత్సవాల లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేశారు.తలులకు వంటల పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ఎల్.బాలు నాయక్,విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ నిర్వహించిన యూత్ సర్వీస్ కార్యక్రమాలు

**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ నిర్వహించిన ఈ సంవత్సరం యూత్ సర్వీస్ కార్యక్రమాలు నేటితో బహుమతుల ప్రధానోత్సవంతో చాలా ఘనంగా ముగిసినవి. ఈ కార్యక్రమలో చీఫ్ గెస్ట్ గా వచ్చిన వి ధీరజ్ వినీల్ వచ్చి పిల్లలు బాగా చదివి మంచి ఉన్నత శిఖరాల్లో ఉండాలని ఇలాగే సేవా కార్యక్రమాలు చేయాలని సందేశం ఇచ్చారు. క్లబ్ కౌన్సిలర్ CA గవర్నెని బాబు శ్రీకర్ రోటరీ క్లబ్ గుడివాడ ఎప్పుడు స్థాపించారు ఎప్పటి నుంచి సేవా కార్యక్రమాల్లో ఉన్నది రోటరీ పర్మినెంట్ ప్రాజెక్ట్స్ గురించి వివరించారు. ప్రెసిడెంట్ యలమంచిలి నాగేశ్వరావు రావు ఈనెల మూడో తేదీ నుంచి యూత్ సర్వీస్ కార్యక్రమాలు ప్రారంభమై 19 తారీకు ముగుసినవని తెలియచేస్తూ ఈ గుడివాడ చుట్టుపక్కల గ్రామాల నుంచి వివిధ స్కూలు పిల్లలు ఈ పోటీల్లో పాల్గొని వాళ్ళ టాలెంట్ ని ప్రదర్శించారు. వాళ్లకి డిఎస్పీ, శ్రీకర్ బాబు లు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్థిక మరియు బౌతిక చేయూతను అంద చేసిన వాళ్లందరికి నా ప్రత్యేక ధన్యవాదములు.. ముఖ్యంగా అడిసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, గండు నరేష్, ఏ మారుతి కుమార్, గుళ్లపల్లి కిరణ్ బాబుకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పిల్లలు 350 మంది అలాగే పిల్లలు తల్లిదండ్రులు కూడా సుమారు 600 మంది వరకు వచ్చి ఈ ఫంక్షన్ ని వీక్షించారు బహుమతులు 400 మందికి ఇవ్వడం జరిగినది. దీనికి మన రోటరీ క్లబ్ మెంబెర్ జాస్తి ఉమామహేశ్వర రావు, తుమ్మల శ్రీనివాస్ లు అల్పాహారం సమకూర్చడం జరిగినది దీనికి సుమారు 30 వేల రూపాయలు ఖరీదు అయినది. కావున వీరిద్దరికి కూడ నా ప్రత్యేక



హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమై ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకండి-చారుగుండ్ల

-మైలవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మహిళల ఆరోగ్యం పై అవగాహన సదస్సు



**మైలవరం,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమై ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిళల ఆరోగ్యం పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా చారుగుండ్ల ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీశక్తితోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు.కుటుంబ భాద్యతలతో పాటు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ తగదన్నారు. సి హెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్. జయప్రకాష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టితో ప్రత్యేకంగా మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్వస్థ్ నారి, సశక్త పరివార్ అభియాన్ పరివార్ కార్యక్రమానికి రూపకల్పన చేశారని అన్నారు.కుటుంబ పోషణలో మహిళలదే కీలక పాత్ర అని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతా ల్లో మహిళలు చిన్నచిన్న జబ్బులకు దగ్గరలో ఉన్న మందుల షాపుల్లో మాత్రలు తెచ్చుకొని వాడి ఆ తర్వాత రోగాలు ముదిరి తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా చిన్నపాటి అనారోగ్యానికి గురైన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని కోరారు.సిడిపివో కె.పుష్పలత మాట్లాడుతూ కుటుంబ భారం మోసే మహిళలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీలు కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్.యం.యం.యస్. మెటీరియల్స్ పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ..



**గిద్దలూరు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాలలో 8.వ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష వ్రాయడానికి అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు,హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. సిద్దేశ్వర శర్మ ద్వారా శుక్రవారం నాడు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శర్మ మాట్లాడుతూ యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షల సామాగ్రిని, స్టడీ మెటీరియల్స్ అందించడం అభినందనీయమన్నారు. దాత డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి, పోటీ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఖర్చు చేస్తున్నానన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో గత 10 సంవత్సరాల నుంచి నేషనల్ మీన్స్ కం స్కాలర్షిప్ పరీక్షను వ్రాయడానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పరీక్ష వ్రాయడానికి ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతే కాకుండా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 8.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. గత సంవత్సరం గిద్దలూరు ప్రాంతంలో 10 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో తమ సొసైటీ ద్వారా సొంత నిధులతో అనుమలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, క్రిష్ణం శెట్టిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిద్దలూరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాదవ బజార్, చొక్కవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బురుజుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల ఎడమకల్లు, ప్రాథమికోన్నత పాఠశాల వెంకటాపురం, ప్రాథమికోన్నత పాఠశాల బయనపల్లె తదితర పాఠశాలల్లో స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు మొర్రి. తిరుపతమ్మ, సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా శాఖ వారీ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి





**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఇంజనీరింగ్ డే మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా స్థానిక విశ్వబ్రాహ్మణ కాలనీలో గల పెంటపాడు సాంబశివ కళ్యాణ్ మండపంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ వారీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు సభాధ్యక్షులుగా చింతలూరు సత్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ జోహార్ బాబు, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ అతిథులుగా కోటా నూకరాజు స్వర్ణకార సంఘం అధ్యక్షులు రాఘవాచార్యులు గుడివాడ సంఘ ఉద్యోగస్తుల సంఘం గౌరవ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో ప్రముఖుల్ని సన్మానం చేశారు. సన్మాన గ్రహీతలు పట్నాల పాండురంగ చారి, నడ్డిదాక సూర్యనారాయణ, బ్రహ్మశ్రీ పుట్టినరోజు సత్యనారాయణ, సీతారామయ్య, పెదన వాస్తవ్యులు సత్యనారాయణ, కోసూరు పాపా చారి గారు డాక్టర్ చింతలూరు శివకృష్ణ వీరికి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగిపురపు వీర రాఘవ చారి విశ్వకర్మ భగవాన్ గురించి.. అలాగే పంచ బ్రహ్మలు గురించి వివరించారు. అలాగే ఇంజనీరింగ్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరరావు గురించి చింతలూరు సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాజబాబు గొంతు నారాయణ లక్కోజి శివ బసవేశ్వర రావు కృష్ణ కిషోర్, పుల్లేటికుర్తి శ్రీను బాబు పాలకొల్లు కేశవరావు పాలూరు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. పెద్ద పార్టీ రవి చిత్తూరు ప్రవీణ్ కుమార్ వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

# హోం గార్డు స్వామి అనారోగ్యం తో మృతి



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామానికి చెందిన జక్కులూరి స్వామి (47) హో మ్ గార్డు 2001 వ సంవత్సరం లో హోమ్ గార్డు 235 గా ఎంపిక అ యినాడు, అప్పటి నుండి ఇప్పటి వరకు విధి నిర్వహించడం చాల జాగ్రత్తగా వుండే వారు, వీరు 2004-06 ఏడాదిలో చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. అప్పుడు చిల్లకల్లు జంక్షన్ వాహనాలతో రద్దీగా ఉండేది. అక్కడ ట్రాఫిక్ నియంత్రణకు అధికారులు స్వామిని కేటాయించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ నియంత్రిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. ఒకసారి స్టేషన్ తనిఖీకి వచ్చిన అప్పటి ఎస్పీ ఎంకే సింగ్ స్వామి సేవలను కొనియాడుతూ ప్రశంస పత్రాన్ని ఇచ్చారు. అప్పటి లో పలు పత్రిక ల్లో వార్తను ప్రచురించటం జరిగింది. అప్పట్లో హోంగార్డు స్వామి పై అధికారులకు నమ్మకమైన ఉద్యోగిగా మెలిగారు. పాత్రికేయులు, ప్రజలతో ఎంతో ఆప్యాయంగా వ్యవహరించారు. పరిచయం వున్న వారు కనిపించినా ప్రేమగా పలకరించేవారు. అనారోగ్యానికి గురైన తర్వాత పెనుగంచిప్రోలు లో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం వద్ద విధులు నిర్వర్తించటంలో తోటి హోంగార్డులు ఆయనకు ఎంతగానో సహకరించారు. గత 15 రోజులు నుండి విజయవాడ లో ప్రవేట్ ఆసుపత్రి చికి త్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు, ముచ్చింతాల గ్రామానికి చెందిన జక్కులూరి స్వామి కీ భార్య,ఇద్దరు పిల్లలు,వున్నారు, స్వామి మృతి పోలీస్ శాఖకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని.శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద పనిచేస్తున్న హోమ్ గార్డులు, ఆలయ సిబ్బంది, చింతిస్తూ వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు..

# ప్రత్యేక దృష్టితో టిడ్కో కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● టిడ్కో కాలనీలో రూ.40 లక్షలతో ఏర్పాటు చేయనున్న బోర్ల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము

● నీటి సమస్య పరిష్కారానికి 8 బోర్ల ఏర్పాటు.... ● కాలనీలో పారిశుద్ధ్య మెరుగుకు దృష్టిపెట్టాం...

● ఒక్కొక్కటిగా ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు...



**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** గత పాలకుల అనాలోచిత విధానాలతో టిడ్కో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. గుడివాడ టిడ్కో కాలనీలో రూ.40 లక్షల మున్సిపల్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేయనున్న సబ్ మర్సబుల్ బోర్ల పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం సాయంత్రం భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.కాలనీలో బోర్లు ఏర్పాటు చేయనున్న ప్రాంతాల వివరాలు.... బోర్ల సామర్థ్య పనితీరు... అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ....టిడ్కో కాలనీ ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు 40 లక్షల నిధులతో నాలుగు బోర్లు వేస్తున్నామన్నారు. వచ్చే నెలలో మరో నాలుగు బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు.టిడ్కో కాలనీలో మౌలిక వసతులు అసంపూర్ణంగా ఉన్నా సరే లబ్ధిదారులకు ఫ్లాట్లు ఇవ్వడంతో.... స్థానికంగా అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ప్రజల సమస్యలను సీఎం చంద్రబాబు, మంత్రులు, కలెక్టర్ దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. గత పాలకుల అనాలోచిత విధానాలతో నేను కొన్న సమస్యలను ....ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇంటర్నల్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచామనీ, 8 బోర్ల ఏర్పాటుతో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. శానిటేషన్ సమస్య పరిష్కారం పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రంలోని అతిపెద్దదైన గుడివాడ టిడ్కో కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ P. శ్రీనివాసరావు, DE M. శివాజీ, I/C అసిస్టెంట్ ఇంజనీర్ బాల శివాజీ, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,కంచర్ల సుధాకర్,నిరంజన్, రామదేని వేణు, యేసు పాదం, సయ్యద్ జబీన్,మహి కీర్తి ఇన్రా సంస్థ ప్రతినిధులు , పెద్ద సంఖ్యలో స్థానిక నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ యువజనోత్సవాలలో విద్యాలయ విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** గత పది రోజులుగా రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారు స్థానిక శ్రీరాంపురంలోని రోటరీ భవనం నందు నిర్వహిస్తున్న పలు ప్రతిభా పోటీలలో విద్యాలయ విద్యార్థులు అనేక పతకాలు సాధించారు. బృంద నృత్య విభాగంలో జూనియర్ జట్టు 1.సభావత్తుల శ్రీనిధి 2.ఓగిరాల గీతిక 3.మోతుకూరి రిషిత 4.తెల్ల హెన్రిత 5.భూపతి జోషిత 6.కమ్మెల చైత్రిక 7.చిరుమామిల్లి లాస్య 8.కామరాజుగడ్డ వినయశ్రీ 9.జెస్సికా మరియు సీనియర్ జట్టు 1.కాగిత ఋష్వీ 2.కోరుపల్లి రూపు రిషిత 3.తుమ్మలచర్ల దామిని శ్రీజ 4.మజ్జి జోషిక మణి 5.బత్తుల హాసినిప్రియ ప్రథమ స్థానం సబ్ జూనియర్ జట్టు 1.మూడెడ్ల ఆశ్రిత 2.జోగి రిషిత 3.దిద్దా నాగదేవి శ్రీ 4.కొంటపోయిన సోనీ 5.ఘంటసాల ప్రీతిప 6.యారమ్ నందిని 7.మీసాల భవ్య శ్రీ 8.నున్న జయ శ్రీవల్లి తృతీయ స్థానం సీనియర్ క్లాసికల్ బృందం పోటీలలో విద్యాలయ 9వ తరగతి విద్యార్థులు 1.ఈడే పూజ శ్రీ 2.పురిటిపాటి పద్మా రెడ్డి 3.పోలగాని భవ్య వర్షిత 4.పువ్వల జోషిక తృతీయ స్థానం పొందారు క్లాసికల్ సోలో నృత్య విభాగంలో చిత్తప్రగడ సాన్విక (7వ) తరగతి ద్వితీయ మరియు వ్యక్తిగత జానపద విభాగంలో కాగిత ఋష్వి (8వ)ప్రోత్సాహక బహు మతి పొందారు . వ్యక్తిగత జానపద విభాగంలో కాగిత ఋష్వి (8వ) ప్రోత్సాహక బహుమతి పొందారు . వ్యాసరచన పోటీలలో 1.గుళ్ళపల్లి ఉమేష్ చంద్ర (9వ) మరియు మట్లపూడి సిరి తేజస్వీ (9వ) తృతీయ స్థానాలు వకృత విభాగంలో విభాగంలో 1.ఈడే సాయి పునీత్ మరియు మట్లపూడి సిరి తేజస్వి తృతీయ స్థానాలు మరియు వ్యక్తిగత గాన పోటీలలో 1.కాగిత రుష్వి (8వ) తృతీయ స్థానం విచిత్ర వేషధారణ పోటీలలో 1.మూడేడ్ల పూర్ణ శ్రీ పునీత్(8వ) తృతీయ స్థానం 1.దిమ్మిటి ప్రత్యూష 2.వేమూరి రేషిక ప్రోత్సాహక బహుమతులు చిత్రలేఖన విభాగంలో 1.అనుపురెడ్డి జ్ఞానశ్రీ(7వ) మూడెడ్ల ఆశ్రిత (4వ) తృతీయ స్థానాలు పొందారు. బహుమతులు పొందిన చిన్నారులను విద్యాలయ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ శాంతిలు అభినందించారు.

# విద్యావికాస్ అవార్డ్ అచ్చీవర్స్



**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ యూత్ ఫెస్టివల్స్ - 2025 నందు మా విద్యావికాస్ చిన్నారులు వివిధ విభాగాలలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు పొందారు. విద్యావికాస్ 6వ తరగతి విద్యార్థిని నేరెళ్ల గోపిక అన్నపూర్ణ తన అద్భుతమైన నృత్య ప్రదర్శన తో " సాంప్రదాయ నృత్య ప్రదర్శన లో " మొదటి స్థానం, జానపద నృత్య ప్రదర్శన లో తృతీయ స్థానం సాధించింది. వ్యాసరచన పోటీలలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని పెద్దిబోయిన హారిక మొదటి స్థానం సాధించి మెమంటో మరియు ప్రశంసా పత్రం పొందింది. చివరి రోజు జరిగిన మ్యూజికల్ చైర్స్ ఆట లో మరో విద్యార్థిని బొమ్ము దేవిశ్రీ 7వ తరగతి ద్వితీయ స్థానం పొందింది. విద్యావికాస్ పాఠశాల లో జరిగిన అభినందన కార్యక్రమం లో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, హైస్కూల్ హెడ్మాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు వెలగా సుధాకర్ లు అవార్డు సాధించిన చిన్నారులకు అభినందనలు తెలియజేసారు. అలాగే విద్యేతర విషయా లలో కూడా తమ విద్యావికాస్ లో ఇచ్చే ప్రాధాన్యత కు ఇది ఒక నిదర్శనమని అన్నారు. అంతే కాకుండా విద్యావికాస్ విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని అన్నారు. విజయాలు పొందిన విద్యార్థులకు 'తల్లిదండ్రులు, విద్యావికాస్ ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేసారు.

# మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడాకారుల ఎంపికలు





**జి.కొండూరు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** స్థానిక ఎస్ ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ఏపీ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ కబడ్డీ కోర్టు ను ఇందిరా ప్రియదర్శిని వాలీబాల్ కోర్టు ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం మండల క్రీడల ఇంచార్జ్ పిడి పురుషోత్తం మాట్లాడుతూ శుక్రవారం మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలకు సంబంధించిన అండర్ 14, అండర్ 17 బాలురు 180 మంది క్రీడా ఎంపికల్లో పాల్గొన్నారని తెలిపారు.వీరిలో 58 మంది కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ , బాడ్మింటన్ చెస్, యోగ క్రీడల్లో డివిజన్ స్థాయికి ఎంపికయ్యారని వెల్లడించారు.అలాగే బాలికలకు అండర్ 14, అండర్ 17 పోటీలు నిర్వహించను న్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ- 2 ఎం.వీరస్వామి, హెచ్ఎం శ్రీలత, పిడి శ్రీలత సునీత పిఈటి లు మాధవరావు,మార్తా తదితరులు పాల్గొన్నారు.

# 30 లీటర్ల నాటు సారా స్వాధీనం వ్యక్తిని అరెస్టు



**రౌతులపూడి,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఉత్తర్వులు ప్రకారం,పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు, ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో రౌతులపూడి పోలీసు స్టేషన్ ఎస్సై కు రాబడిన నాటు సారా అక్రమ రవాణాకు సంబంధించి సమాచారం మేరకు రౌతులపూడి గ్రామ శివారు మరిడమ్మ తల్లి గుడి వద్ద వాహనాలు తనిఖీలో కుర్రి శివ ప్రసాద్ రెడ్డి s/o అబ్బాయి రెడ్డి రంపచోడవరం గ్రామం (ప్రస్తుతం ఎస్.పైడిపాల గ్రామంలో ఉంటున్నాడు ) అనే వ్యక్తి ని అరెస్టు చేసి అతని వద్ద నుండి 30 లీటర్ల నాటు సారా ను స్వాదినం చేసుకొని, నాటు సారా రవాణాకి ఉపయోగించిన బండిని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది.ముద్దాయిను జ్యూడిసియల్ రిమాండు నిమిత్తం తుని జెఎఫ్ సిఎం కోర్ట్ నందు హాజరు పరచడం జరుగుతుంది. అని ఎస్ఐ తెలిపారు ఈ వాహన తనిఖీ లో సిబ్బంది కానిస్టేబుల్స్ నూకరాజు,రాఘవలు పాల్గొన్నారు.

# గిరి బలిజ జి ఓ 5 రద్దు చేయాలి

- కాపు ల బీసీ రిజర్వేషన్ కోసం, సమస్యల పరిష్కారం కోసం ఆమరణ దీక్ష చేస్తా
- రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్





**విజయవాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం దొమ్మరుల ను వారి సామాజిక గుర్తింపు మారుస్తూ గిరి బలిజగా జి ఓ నెంబర్ 5 విడుదల చేయడాన్ని ఖండిస్తున్నట్లు రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ శుక్రవారం విజయవాడ లో గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో చందు జనార్దన్ మాట్లాడుతూ కులాలమధ్య విభేదాలు సృష్టించాల్సిన అవసరం కూటమి పెద్దల కెందుకని బలిజలపై కక్ష సాధింపు విడ నాడాలని సూచించారు. తక్షణం గిరి బలిజ జి ఓ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. దశాబ్దాల నుండి పరిష్కారానికి నోచుకోని బీసీ రిజర్వేషన్ కోసం పోరాడాలని అందుకోసం రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. కాపు జె.ఎ.సి.సమావేశం గతం లో తీర్మానించిన కాపు,బలిజ, తెలగ,ఒంటరి,తూర్పుకాపు,మున్నూరు కాపు సమస్యలపై దశలవారి ఉద్యమ కార్యాచరణను రూపొందించడమే కాక అన్ని జిల్లా లలో పర్యటనలు, సమావేశలు, రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన నున్నట్లు తెలిపారు. పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని కాపులు అధికారం లో కి తీస్తే బలిజ కాపు వర్గాలను అనగదొక్కుతున్నారని చందు జనార్దన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం లో అగ్ర స్థాయి నాయకులు వంగ వీటి మోహన రంగా అని అటువంటి నాయకులు కి గౌరవమిస్తూ కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని డిమాండ్ చేసారు. కాపు ఉద్యోగ జేఏసీ నాయకులు సోమారౌతు రామకృష్ణ మాట్లాడుతూ కాపు ఉద్యోగస్థుల సమస్యలను కూటమి ప్రభుత్వం పాటిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి రాజేందర్(ఐకాన్ గ్రూప్),గంటా సాయి వరప్రసాద్,చందు భావ నారాయణ,పెన్నేటి దామోదర్,,పాలంకి రామారావు, కొక్కిరాల సంజీవ్,వెలివెల సత్యనారాయణ,జొన్నా రాజేష్,కంది నాయుడు, నెలబండ్ల రాజు,,మసాబత్తుల శ్రీనివాస్,రామాయణపు సాంబయ్య, కటకం ధర్మారావు, తోట సాంబ శివరావు,,,అల్లం రాజేష్, పులిగడ్డ సత్యనారాయణ,ఆకుల తిరుమలరావు, ఎపు గంటి సాయి కృష్ణ, కలిగినిడి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపాలి

## -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము- సుఖద దంపతులు

- యాహు సంస్థ, వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం
- విద్యార్థులతో మమేకమవుతూ సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే రాము - సుఖద దంపతులు
- డ్రగ్స్ వినియోగంతో ఆలోచన శక్తి కోల్పోయి అనర్థాలకు కారకులవుతారు.. ఎమ్మెల్యే రాము
- బావి భారత పౌరులైన విద్యార్థులు డ్రగ్స్ కు నో చెప్పి, జీవితానికి ఎస్ చెప్పాలి.. ఫౌండేషన్ కన్వీనర్ సుఖద





**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** విద్యార్థులు, యువత, అనే వ్యత్యాసం లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుఖద దంపతులు కోరారు. ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్లో గల కైకాల కళామందిర్ ప్రాంగణంలో యాహు సంస్థ మరియు వెనిగండ్ల ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సును శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. సదస్సులో పలువురు నిపుణులు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో మమేకమవుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఎమ్మెల్యే రాము సుఖద దంపతులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఉత్సాహంగా సమాధానం చెప్పారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని స్లైడ్ రూపంలో వెనిగండ్ల ఫౌండేషన్ కన్వీనర్ సుఖద విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ డ్రగ్స్ ఏ రూపంలో తీసుకున్న అనర్థమేనని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల నిండు జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. విద్యార్థి దశలోనే డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించిన, సేవించిన చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. డ్రగ్స్ మత్తులో ఆలోచన శక్తి కోల్పోయి ఎన్నో అనర్థాలకు కారకులు అవడమే కాకుండా, ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయని ఎమ్మెల్యే రాము విద్యార్థులకు తెలిపారు. మన చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే ప్రభుత్వ టోల్ ఫ్రీ 1972 నెంబర్కు సమాచారం అందించడం ద్వారా... వారి జీవితాన్ని కాపాడిన వారం అవుతామని ఎమ్మెల్యే రాము అన్నారు. వెనిగండ్ల ఫౌండేషన్ కన్వీనర్ సుఖద మాట్లాడుతూ నేడు సదస్సులో పాల్గొన్న చిన్నారుల ఉత్సాహం చేస్తుంటే సంతోషంగా ఉందన్నారు. నేటి సమాజంలో బాల్య దశలోనే కొందరు డ్రగ్స్ కు బానిసలు కావడం బాధాకరమని, వారిలో మార్పు తెచ్చేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. బావి భారత పౌరులైన విద్యార్థులు డ్రగ్స్ కు నో చెప్పి జీవితానికి ఎస్ చెప్పాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే తమ కలలుగన్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఎమ్మెల్యే రాము సుఖద దంపతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన విద్యార్థులకు యాహు సంస్థ ప్రతినిధులు బహుమతులు అందించారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు యాహు సంస్థ ప్రతినిధులు టీ షర్టు మరియు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అవగాహన సదస్సులో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, ఎంఈఓ లు రజిని, బాలాజీ యాహు ప్రతినిధులు, ప్రభుకాంత్, దేవరపల్లి వినయ్, రామకృష్ణ, వెనిగండ్ల ఫౌండేషన్ డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయి - డా.అరుణ

## -స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి - సర్పంచ్ కోటమ్మ






**మైలవరం,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా.అరుణ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్"కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగుజాడల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలమేరకు మైలవరం మండల పరిధిలోని పొందుగల గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్, జాతీయ అవార్డు గ్రహీత గుగులోతు కోటమ్మ సహకారంతో చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యం లో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ స్త్రీలందరూ రొమ్ము క్యాన్సర్ యొక్క స్క్రీనింగ్ మరియు గర్భాశయ ముఖద్వార స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు.గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామానికి చెందిన బూదేటి రామారావు మాట్లాడుతూ పీఎంజేఏవై రిజిస్ట్రేషన్ ప్రతి ఒక్కరూ చేయించు కోవాలి,అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో అందిస్తున్న ఆరోగ్య సేవలు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగులోతు రాంబాబు ,గ్రామ నాయకులు, చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రియదర్శిని, అంగన్వాడీ కార్యకర్తలు,ఏఎన్ఎం శాంతి,ఆశా వర్కర్లు లావణ్య, కరుణ కోటేశ్వరమ్మ టాటా ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ సి.ఎస్.ఈ విద్యార్థుల ప్రతిభ



**మైలవరం, సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఇంజనీర్స్ డే ను పురస్కరిం చుకొని ఎస్ ఆర్ ఎం (SRM) యూనివర్సిటీ లో నిర్వహించిన 19వ నేషనల్ లెవెల్ సింపోసియం లో స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థి గోగినేని పవనేశ్ మరియు బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచి నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె.అప్పారావు శుక్రవారం తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు గాను గోగినేని పవనేశ్ కు ప్రథమ బహుమతితో పాటు రూ.40 వేలు నగదు బహుమతి గెలుచుకున్నాడని వెల్లడించారు.ఈ ఘనత సాధించిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరి ంగ్ విద్యార్థులను ప్రిన్సిపాల్ అప్పారావు, సి.ఎస్.ఈ విభాగాధిపతి డా.ఎస్.నాగార్జునరెడ్డి, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# బీబీఏ లో ఘనంగా అక్కినేని జయంతోత్సవం..



**విజయవాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ప్రముఖ సినీ హీరో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా శుక్రవారం ది బెజవాడ బార్ అసోసియేషన్ లో అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, చీదెళ్ళ నాగేశ్వరరావు సహకారంతో ఎ.ఎన్.ఆర్. జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ది బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఎ కె భాష అధ్యక్షతన అక్కినేని నాగేశ్వరరావు నీ స్మరించుకుంటూ ఆపాత మధురాలను ఆలపిస్తూ అక్కినేనికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఎ సత్యానంద్ గారు మరియు 12 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ సునీల్ కుమార్ గారు హాజరై తిలకించారు. ఈ కార్యక్రమానికి సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని వారు కోరిన పాటలతో ఎంజాయ్ చేశారు.

# శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..

## -22నుండి అక్టోబర్ 2వరకూ దసరా ఉత్సవాలు..



**కాకినాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** స్థానిక సూర్యారావు పేటలో వేంచేసిఉన్న శ్రీ బలాత్రిపురసుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఉత్సవ కమిటీ అధ్యక్షులు గ్రంధి నారాయణరావు(బాబ్జి),కార్యనిర్వహణాధికారి వి.వీర్రాజు చౌదరి తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు.ఈ సంవత్సరం 11రోజుల పాటు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయని అన్నారు.ఈసంవత్సరం కూడా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశామని, త్రాగునీరు, వైద్య శిబిరం, మహిళలకు భద్రత, చిన్న పిల్లలకు పాలు,భక్తులకు తదితర ఏర్పాట్లు చేశామన్నారు.ప్రతిరోజూ అమ్మవారికి కుంకుమార్చన,చండీహెూమం, గోపూజ, అన్నప్రసాద వితరణ వుంటాయని తెలిపారు.ప్రతిరోజూ అమ్మవారికి విశేష పూజలు, అవతారాలు ఉంటాయన్నారు. 22న విల్లంబులు,23న ఊయల,24న పుస్తకపాణి,25న వీణాపాణి,26న మహాలక్ష్మి,27న జపమాల,28న సింహా రోహణం,29న రక్తబీజాక్షుని వధ,మూలా నక్షత్రం సందర్భంగా సామూహిక సరస్వతీ పూజలు,30న శంభునిశంభుల వధ,అక్టోబర్ 1న మహిషాసుర మర్ధిని,2న విజయదశమి సందర్భంగా అమ్మవారు సువర్ణ కవచం(బంగారు చీర)లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు, దాతల సహకారంతో భక్తులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు చేశామని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
**R.C.A. No. 4/2025**

Between :-
Dinesh Kumar Vadera ... Appellant
And
1). Kolluru Muralidhar (Died) ... Respondent No. 1
2). Madupalli Syamala & 5 Others ... Respondent No's 2 to 7
To
(1). Gurram Nirmala W/o. Hari Kumar, R/o. T-3/4, Aiswarya Towers Kotilingam Street Seetharampuram Vijayawada - 520 004. ... (Respondent No. 3)
(2). Dupuguntla Vijaya Lakshmi W/o. Srinivasa Rao R/o. Krishnalanka Vijayawada - 13. ... (Respondent No. 5)
... Respondent No's. 3 & 5

(1). Kolluru Muralidhar (Died) And (2). Madupalli Syamala & 5 Others పై Appellant అయిన Dinesh Kumar Vadera, RCA No. 4/2025 అప్పీలును దాఖలు చేసి ఉన్నారు. Respondent No's. 3 & 5 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు వంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు శ్రీ కోర్టు వారు కేసును 13-10-2025 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున, ది. 13-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిముషము లకు సదరు పై కోర్టు యందు Respondent No's. 3 & 5 అయిన మీరు కాని లేక మీ తరపున న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల సదరు అప్పీలును మీ పరోక్షమునందు తీర్మానించగలరు అని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

**వాయిదా తేదీ : 13-10-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
**Chanumolu Jagadeesh**
Advocate
D.No. 29-14-24, 1st Floor, Opp : I.V. Palace, Prakasam Road, Governorpet, Vijayawada-2
Mobile : 9866682222
19-09-2025



**ప్రకటన**
**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P. No. 72/2024 In O.S. No. 209/2023**

Between:
ఆరేపల్లి రోహిణి కుమార్ ... D.Hr/వాది
మరియు
కంతేటి స్వరూప్ ... J.Dr/ప్రతివాది
To.,
**J.Dr/ప్రతివాది అడ్రస్ :**
కంతేటి స్వరూప్, S/o. సత్య వెంకట కృష్ణారావు, వృత్తి : వ్యాపారం, R/o. డోర్ నెం. 14/431, రాబర్ట్సన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నెంబరు E.P. No. 72/2024 in O.S. No. 209/2023లో J.Dr/ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 29-09-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేది : 29-09-2025**
**పేర్ని సురేష్ బాబు**
D.Hr/వాది తరపున న్యాయవాది మచిలీపట్నం.
ది.17-09-2025



**ప్రకటన**
**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సివల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P. No. 39/2025 In O.S. No. 444/2022**

Between:
సమ్మెట పార్వతి ... D.Hr/వాది
మరియు
సమ్మెట శ్రీనివాసబాబు ... J.Dr/ప్రతివాది
To.,
**J.Dr/ప్రతివాది అడ్రస్ :**
సమ్మెట శ్రీనివాసబాబు S/o. చంబయ్య, వృత్తి : వ్యాపారం, R/o. పాత పంచాయతీ ఆఫీస్ ఎదురు, ముక్కొల్లు, గూడూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు E.P. No. 39/2025 in O.S. No. 444/2022లో J.Dr/ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 08-10-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేది : 08-10-2025**
**పేర్ని సురేష్ బాబు**
D.Hr/వాది తరపున న్యాయవాది మచిలీపట్నం.
ది.17-09-2025



**IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) :: VIJAYAWADA**
**I.P.No.10 of 2025**
(Creditor Insolvency Petition)

Between:
Uppu Prasanna Lakshmi ... Petitioner
And
1. Divi Krishna,
2. Budde Sunitha ... Respondents

Respondent No.1:
Divi Krishna, S/o Late Sambasiva Rao, Flat No.101, Sky Towers, D.No.75-12-42,Bank Center, Bhavanipuram, National High Road,Vijayawada-520012, N.T.R. District.

Please take notice that the petitioner filed the petition against you To adjudicate the 1 st respondent as an Insolvent and other reliefs and the petition stands posted on 25-09-2025 at 10-30 A.M. for your appearance either in person or to engage an Advocate. If you fail to attend before the Honorable Court on that day the matter will be decided in your absence.
(By the Honorable Court order)
M.Adinarayana Rao,
Advocate, Vijayawada-2.



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
**I.A. No. 698/2025 In R.C.A. No. 4/2025**

Between :-
Dinesh Kumar Vadera ... Petitioner/Appellant
And
1). Kolluru Muralidhar (Died) ... Respondent No. 1
2). Madupalli Syamala & 5 Others ... Respondent No's 2 to 7/ Respondent No's 2 to 7
To
(1). Gurram Nirmala, W/o. Hari, Kumar, R/o. T-3/4, Aiswarya Towers, Kotilingam Street, Seetharampuram, Vijayawada - 4. ... (Respondent No. 3)
(2). Dupuguntla Vijaya Lakshmi, W/o. Srinivasa Rao R/o. Krishnalanka, Vijayawada -13. ... (Respondent No. 5)
... Respondent No's. 3 & 5/Respondent No's. 3 & 5

(1). Kolluru Muralidhar (Died) And (2). Madupalli Syamala & 5 Others పై Appellant అయిన Dinesh Kumar Vadera, RCA No. 4/2025 అప్పీలును దాఖలు చేసి ఉన్నారు. సదరు అప్పీలు నందు ప్రతివాదులైన Madupalli Syamala & 5 Others దాఖలు చేసుకొన్న E.P.No. 132/2025 in R.C.C. No. 43/2016 on the file of the Rent Controller-Cum IV Addl. Civil Judge (Junior Division), Vijayawada యొక్క Proceedings పై Stay విధించమని కోరుతూ Appellant దాఖలు చేసుకొన్న Stay Petition (i.e. I.A. No. 698/2025) లో Respondent No's. 3 & 5 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు శ్రీ కోర్టు వారు కేసును 13-10-2025 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ది. 13-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిముషములకు సదరు పై కోర్టు యందు I.A. No. 698/2025 లో Respondent No's. 3 & 5 అయిన మీరు కాని లేక మీ తరపున న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు Stay Petition ను మీ పరోక్షమునందు తీర్మానించగలరు అని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

**వాయిదా తేదీ : 13-10-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
**Chanumolu Jagadeesh**
Advocate
D.No. 29-14-24, 1st Floor, Opp : I.V. Palace, Prakasam Road, Governorpet, Vijayawada-2. Mobile : 9866682222
19-09-2025



**IN THE COURT OF THE HON'BLE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA**
**I.A. No. 380/2025 In O.S. No.1022/2022**

Between :-
Mallampati Srinivasa Rao ... Petitioner/Plaintiff
And
Pothuluri Nageswara Rao ... Respondent/Defendant
To
Pothuluri Nageswara Rao, S/o. Chandraiah, R/o. Door No. 7-17, Near Jabili Hospital, Krishnaveni School Road, Poranki, Penamaluru Mandal, Krishna District.
... Respondent/Defendant

Pothuluri Nageswara Rao పై Plaintiff దాఖలు చేసిన O.S. No.1022/2022 దావాను శ్రీ కోర్టు వారు డిఫాల్ట్ క్రింద డిస్మిస్ చేసి ఉన్నందున సదరు దావాను Restore చేయమని పై నెంబరు గల I.A. No. 380/2025 (Petition for the Restoration of the Suit) ను Petitioner/Plaintiff అయిన Mallampati Srinivasa Rao గారు దాఖలు చేసి ఉన్నారు. సదరు I.A. No. 380/2025లో Respondent/Defendant అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు శ్రీ కోర్టు వారు కేసును 23-10-2025 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ది. 23-10-2025 తేదీన ఉదయం గం. 10-30 నిముషములకు సదరు పై కోర్టు యందు I.A. No. 380/2025 లో Respondent/Defendant అయిన మీరు కాని లేక మీ తరపున న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటిషన్ ను మీ పరోక్షమునందు తీర్మానించగలరు అని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

**వాయిదా తేదీ : 23-10-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
**Chanumolu Jagadeesh**
Advocate
D.No. 29-14-24, 1st Floor, Opp : I.V. Palace, Prakasam Road, Governorpet, Vijayawada-2. Mobile : 9866682222
19-09-2025


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188